ప్రజాగ్రహానికి గురికాక తప్పదు: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తమ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత రాహుల్ గాంధీ పట్ల కేంద్ర బిజెపి ప్రభుత్వం చారిత్రక తప్పిదం చేసిందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చీకటి చార్లెస్ మండిపడ్డారు. ప్రజల చేత, ప్రజల కోసం ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధి, పార్లమెంటు సభ్యులైన రాహుల్ గాంధీపై తొందరపడి అనర్హత వేటు వేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. దొంగలకు నాయకునిగా చెలామణి అవుతున్న నరేంద్ర మోడీ అనాలోచిత చర్యలను దేశ ప్రజలు తీవ్రంగా పరిగణిస్తున్నారని ధ్వజమెత్తారు. అసమర్థ వెధవలకు పదవులొస్తే పరిస్థితి ఇలాగే ఉంటుందన్నారు. భారత దేశాన్ని ప్రయివేటు వ్యక్తులకు తాకట్టు పెట్టి మోడీ ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించడం సరైంది కాదన్నారు. పార్లమెంట్‌లో ప్రశ్నించే గొంతు ఉండకూడదనే ఉద్దేశంతో రాహుల్ గాంధీపై బహిష్కరణ వేటు వేశారని ఇది చారిత్రక తప్పిదంగా దేశ ప్రజలు భావిస్తున్నారని చెప్పారు. రాహుల్‌గాంధీ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జరిపిన జోడో యాత్రలో యావత్ భారత దేశమే ఆయన వెంట నడిచిందన్నారు. జోడోయాత్రతో ప్రజల అండదండలతో పాటు ప్రజాదరణ పెరిగిందన్నారు. రాహుల్‌గాంధీ వెంట నడిచిన ప్రజా వెల్లువలో 2024లో బిజెపి ప్రభుత్వం కొట్టుకు పోతుందని బెంబేలెత్తిన మంకీ బాత్ నరేంద్ర మోడీ ఓర్వలేక రాజకీయ కుట్రకు, కుతంత్రాలకు తెరలేపారని విమర్శించారు. మోడీకి ఘోరీ కట్టే రోజులు దగ్గర పడ్డాయని హెచ్చరించారు. రాహుల్ గాంధీతో పాటు భారతదేశాన్ని కాపాడుకోకపోతే దేశం ప్రమాదంలో పడే పరిస్థితి ఉందన్నారు.

మతి స్థిమితంలేని యువతి తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర-పులివెందుల: మతిస్థిమితం లేని యువతిని తల్లిదండ్రులకు అప్పగించిన ఉదంతం మంగళవారం పులివెందుల పట్టణంలో చోటు చేసుకుంది. వివరాలిలా వున్నాయి. పెండ్లిమర్రి మండలం బాలయ్యగారి పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రసన్న అనే యువతి మతి స్థిమితంలేదు. గత 10 రోజుల క్రితం పులివెందుల పట్టణం కడప రోడ్‌లో అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా తిరుగుతూ ఉన్న యువతిని చూసిన ట్రాఫిక్ ఎస్ ఐ హాజీ వల్లి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజుకి విషయం వివరించారు. నైట్ షెల్టర్ మేనేజర్ ఓబన్న తో మాట్లాడి నైట్ షెల్టర్‌లో చేర్పించారు. ఈ యువతిని మంగళవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఎస్ చిరంజీవి సమక్షంలో ఆమె తండ్రి బంధువులకు అప్పగించారు. మతి స్థిమితం లేని యువతి పులివెందుల లో ఉన్నట్లు ఎవరైనా గుర్తించండి అని సామాజిక మాధ్యామలలో ప్రచారం చేయగా ఆ యువతి తల్లిదండ్రులు బంధువులు స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజును మొబైల్ ద్వారా సమాచారం అందుకుని మంగళవారం పులివెందుల కి రావడంో ఆ యువతి పేరు లక్ష్మీ ప్రసన్న అని, మతి స్థిమితం లేని కారణం గా ఇల్లు విడిచి తప్పి పోయి ఇక్కడకి చేరుకుంది అని యువతి తండ్రి రమణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆ యువతి తండ్రి బంధువులు పోలీస్ లకు, నైట్ షెల్టర్ సిబ్బందికి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి బృందానికి యువతి అప్పగించడంలో తోడ్పాటు అందించిన ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పుట్టపర్తి నారాయణ చార్యుల 109వ జయంతి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : సరస్వతీ పుత్రుడు పుట్టపర్తి రామాచార్యులు అని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జి లక్ష్మిరెడ్డి అన్నారు. మంగళవారం కో-ఆపరేటివ్ కాలనీలో ఉన్న అనాధ శరణాలయం సాయిబాబా నందు పుట్టపర్తి నారాయణ చార్యులు 109వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఆయన మాట్లాడుతూ 14 భాషలు తెలిసిన బహు భాష లు తెలిసిన బహు భాష కవి పుట్టపర్తి అని ఆయన కొనియాడారు ఆయన కవిత్వాలు ఆంగ్లము, తమిళ్, మలయాళ, కన్నడ, హిందీ భాషలలో గ్రంధులు రాయడం జరిగింది అన్నారు. పుట్టపర్తి చివరి దశలో మహానగరంలో ఉన్న శ్రీరామ కృష్ణ పాఠశాల నుండి ఉపాధ్యాయులుగా సేవలందించినారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శరణాలయ మేనేజర్ మునుగ బద్రీనాథ్, ఆర్కే సమితి అధినేత అబ్దుల్ రాయల్ కరిముల్లా, ఓబుల్ రెడ్డి, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ వేదిక ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మేడా

5న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాక

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట కోదండ రామాలయ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జున రెడ్డి గారు మంగళవారం ఒంటిమిట్టలో నీ సీతారాముల కళ్యాణ వేదిక భక్తులు వీఐపీలు వీవీఐపీలు కూర్చుంటే గ్యాలరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్టలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర నలుమూలల నుంచి అశేష జనవాహిని పాల్గొనున్న నేపథ్యంలో వారందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం జరుగుతుందని ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సీతారాముల కళ్యాణం ప్రతి ఒక్కరు వీక్షించే విధంగా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట ఎంపీపీ గడ్డం జనార్ధన్ రెడ్డి రాష్ట్ర గిడ్డంగుల డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఇరగంరెడ్డి, సుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి, వైకాపా మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి, వైసీపీ నాయకులు ఆకేపాటి శివారెడ్డి, చేలూరు శేషారెడ్డి, పెన్నపేరూరు ఎంపీటీసీ ముమ్మడి నారాయణరెడ్డి, పెన్నపేరూరు సర్పంచ్ దిబ్బయ్య, గంగపేరూరు సర్పంచ్ ప్రతినిధి కూండ్ల ఓబుల్‌రెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ దున్నూతల లక్ష్మీనారాయణరెడ్డి, కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ, చెర్లోపల్లె సర్పంచ్ సొంటా సుబ్బారెడ్డి హాజరయ్యారు.

ఘనంగా జీవనజ్యోతి స్కూల్ ఫేర్‌వెల్ డే

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఘనంగా జీవనజ్యోతి స్కూల్ ఫేర్‌వెల్ డే ఫక్షన్‌ను నిర్వహించారు. ఈ సంధర్భంగా జీవనజ్యోతి విద్యాంస్థల అధినేత రామిరెడ్డి మాట్లాడుతూ 2000వ సంవత్సరంలో 300మందితో ప్రారంభం అయిన ఈ పాఠశాల నేడు 18బ్రాంచులు కలిగి 9వేల మంది విధ్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని అన్నారు. మా పాఠశాలలో చదివిన విధ్యార్థిణి, విధ్యార్థులు ఎంతో మంది ఉన్నత స్థితికి చేరుకున్నారన్నారు. 172మంది ఐఐటీలో చేరారన్నారు. 28మంది డాక్టర్ కోర్సులు పూర్తిచేసి స్థిరపడ్డారని అన్నారు. అలాగే సివిల్, ఇంజనీరింగ్ విధ్యార్థులు ఎంతో మంది ఐఏఎస్ కోచింగ్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం పాఠశాలలో కల్చరల్ ప్రోగ్రామ్స్ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అమర్‌నాధ్‌రెడ్డితో పాటు అధ్యాపకులు, విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

డాక్టర్ అచ్చన్నకు అఖిలపక్షం అశ్రునివాళి

విశాలాంధ్ర-కడప రూరల్ : పశుసంవర్ధక శాఖ కడప జిల్లా డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ అచ్చన్న పాశవిక హత్యకు గురికాబడడం దారుణమని వారి మృతికి సంతాపంగా అఖిలపక్ష నాయకులు క్రొవ్వొత్తులతో నివాళు లర్పించారు. మంగళవారం సాయంత్రం కడపలో అంబేద్కర్ విగ్రహం సర్కిల్ వద్ద అఖిలపక్ష నాయకుడు నిరసన చేపట్టారు. అచ్చన్న హత్య పోలీసుల నిర్లక్ష్య పూరిత ప్రభుత్వ హత్యని పేర్కొన్నారు. దళిత అధికారి హత్యకు కారకులైన వారనందరిని కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వెంకటశివ జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణమూర్తి సుబ్రహ్మణ్యం ,సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్, టిడిపి నేత లక్ష్మిరెడ్డి, ఆర్ సి పి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి, విరసం రాష్ట్ర నాయకురాలు వరలక్ష్మి, మైనారిటీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఎస్ దస్తగిరి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఆమూరి బాలదాసు బీఎస్పీ జిల్లా ఇన్చార్జి సగిలి గుర్రప్ప, సీనియర్ జర్నలిస్ట్ అంజి, లోక్సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు దేవర శ్రీకృష్ణ, హేతువాద సంఘం సిఆర్వి ప్రసాద్, ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ శివా నాయక్, రమణ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులు మేకల శివార్జున, పౌరాకుల సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, జనసేన హరి రాయల్, ప్రజా సంఘాల నాయకులు మద్దిలేటి,మల్లికార్జున, డిఎం ఓబులేసు, భాగ్యలక్ష్మి, అంకుశం, రాహుల్, పల్లవోలు రమణ, సుబ్రహ్మణ్యం, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు:ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

తన హయాంలోనే అభివృద్ధి -ప్రభుత్వానికి అండగా ఉండాలని వినతి -'ఆసరా' సభలో ఎమ్మెల్యే

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. అంతకు ముందు ఎర్రగుంట్ల ప్రాంతంలోని 1196 డ్వాక్రా సంఘాలకు సంబం దించి మంజూరైన రూ.10,92,41,447మెగా చెక్కును ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

విశాలాంధ్ర-యర్రగుంట్ల : రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందని, లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా వ్యవహరించం జరుగుతోందని జమ్మలమడుగు శాసనసభ్యులు డా.మూలె సుధీర్‌రెడ్డి ఉద్ఘాటించారు. మంగళవారం స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో మంగళవారం ఆసరా పథకం మూడో విడత సాయం అందజేత కార్యక్రమం జరిగింది. మున్సిపల్ చైర్మన్ మూలె హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పాల్గొన్న సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వ హయాంలో జన్మభూమి కమిటీల సిఫారసుల మేరకు అర్హుల ఎంపిక ప్రక్రియ కొనసాగిందని అందులో అవినీతి కూడా దాగి ఉండేదని విమర్శించారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించేందుకు వీలుగా ప్రభుత్వం ప్రోత్సహి స్తోందన్నారు. తమ ప్రభుత్వం మహిళా పక్షపాతి అని చెప్పుకునేందుకు గర్వపడుతున్నామన్నారు. మహిళల సాధికారతకు ఆసరా పథకం దోహదపడుతుందని గుర్తుచేశారు. రాష్ట్రంలోని పొదుపు సంఘాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని ఆయన కొనియాడారు. నియోజకవర్గ వ్యాప్తంగా తన హయాంలోనే పలు అభివృద్ధి పనులు సాధ్యమయ్యాయని ఆయన చెప్పుకున్నారు. చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బాలయ్య మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ఎంతగానో శ్రమిస్తున్నా

రవాణా సౌకర్యం కరువు

ఆసరా కార్యక్రమానికి పొదుపు సంఘాల మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అయితే వీరికి రవాణా సౌకర్యం కల్పించడంలో సంబంధిత ప్రభుత్వ శాఖలు విఫలం అయ్యాయన్న విమర్శలు వెల్లువెత్తాయి. సమావేశ నిర్వహణకు ప్రభుత్వం కొంత మొత్తం నిధులు మంజూరు చేసింది. అయితే పొదుపు మహిళలు ఎవరికి వారే సభాస్థలికి చేరుకున్నారు. కార్యక్రమం అనంతరం తిరిగి వెళ్లే సమయంలో కూడా వాహనాలు అందుబాటులో లేకపోవడంతో వారు పడ్డ కష్టాలు అన్నీ ఇన్నీ కావు. ఎండ తీవ్రత అధికంగా ఉండడం పట్టణానికి దూరంగా ఉన్న సభా స్థలి నుండి ఇళ్లకు చేరుకునేందుకు వారు శ్రమించాల్సి వచ్చింది. మహిళల కోసం కార్యక్రమ నిర్వహణకు ప్రభుత్వం నిధులు కేటాయిం చినట్లు సమాచారం. అయితే అర్బన్ పరిధిలో కేవలం రూ.10వేలు మాత్రమే కేటాయింపు జరిగినట్లు తెలిసింది. సభకు హాజరైన వారికి మజ్జిగ ప్యాకెట్లు, సమోసాలు మాత్రమే సమకూర్చడం గమనార్హం. ప్రభుత్వం తగినంత నిధులు సమకూర్చిన ప్పటికీ మహిళలకు రవాణా, భోజన సౌకర్యాలు కల్పించడంలో సంబం దిత అధికారులు విఫలం అయ్యారన్న వాదన బలంగా వినిపించింది. కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సభా స్థలి ప్రధాన రహదారి వద్ద నిల్చొని ఆటోలు, తమ వాహనాల ద్వారా మహిళలను గమ్యస్థానాలకు చేర్చే చర్యలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన ఆటో నిర్వాహకులకు బాడుగలు కూడా చెల్లించడం గమనార్హం.

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ద్వారా విద్యార్థులకు నైతిక విలువలు రూపుదిద్దుకుంటాయి

జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప నగరం శంకరాపురంలోని స్కౌట్ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం జరుగుతున్న స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లకు జరుగుతున్న శిక్షణా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక సేవ, దేశ భక్తి పెంపొందడానికి స్కౌట్ శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా మంచి పౌరులుగా తీర్చిదిద్దేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ కు చెందిన స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు అందరూ ఏడు రోజులపాటు పొందుతున్న శిక్షణను వారి పాఠశాలల్లో సక్రమంగా అమలు చేయాలన్నారు. బేసిక్, అడ్వాన్సుడ్ శిక్షణ పొందిన వారే తమ విద్యార్థులకు సక్రమంగా శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. కాబట్టి యూనిట్ లీడర్లు అందరూ సేవాభావం కలిగి క్రమ శిక్షణతో పనిచేయాలన్నారు. స్కౌట్ క్రమశిక్షణకు మారు పేరని, విద్యార్థి దశలో ప్రతి విద్యార్థి స్కౌట్‌లో చేరాలన్నారు. అదేవిధంగా విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు, పాటలు, మాటలలో నైపుణ్యం పొందాలని గురువులకు మించిన శిష్యులను తయారు చేయాలని శిక్షణకు హాజరైన ఉపాధ్యాయులను దేశించి ఆయన తెలిపారు. స్కౌట్ సర్టిఫికెట్ కలవారికి విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ప్రతి పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని స్కౌట్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, అసిస్టెంట్ సెక్రటరీ శివప్రసాద్, ట్రెజరర్ రమణయ్య, ఎల్ ఓ సిలు జి.వెంకటేశ్వర్లు, శకుంతలమ్మ, శంకరమ్మ, ఎస్ టి సి లు ఉమాదేవి, మోహన్ రావు, ఎస్‌టీసీలు రజియా బేగం, ఏఎల్టి శివప్రసాద్, రెండు జిల్లాల స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే మహిళా సాధికారతకు పెద్దపీట:అంజాద్ బాషా

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జగనన్న ప్రభుత్వం లోనే మహిళలకు పెద్ద పీఠ వేసి మహిళల సాధికారతకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్‌బి అంజాద్ బాషా అన్నారు. మంగళవారం స్థానిక మరియాపురం చర్చి ఆవరణలో నగరపాలక సంస్థ, మెప్మా వారి ఆధ్వర్యంలో 3వ విడత వైయస్సార్ ఆసరా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి దృష్టిలో ఉంచుకొని పేద, నిరుపేదలకు "నవరత్నాలు" కార్యక్రమం ద్వారా అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని అన్నారు. మహిళల సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సాధికారత లో భాగంగా ప్రభుత్వం నవరత్నాలులో భాగంగా "వైయస్సార్ ఆసరా" పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టి బీసీ, ఎస్సీ, ఎస్‌టి, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ఆర్థిక సహాయం అందించడానికి ప్రత్యేక సంక్షేమ కార్యక్రమమే "వైయస్సార్ ఆసరా" అని అన్నారు. అనంతరం మెప్మా పిడి రాం మోహన్ రెడ్డి, కార్పొరేటర్లు చల్లా రాజశేఖర్, షేక్ మహమ్మద్ షఫీ, నాయకులు సరపురెడ్డి సుబ్బారెడ్డి, బంగారు నాగయ్య యాదవ్, టి.వి.సుబ్బమ్మ, మరియలు ప్రసంగించారు. తదనంతరం మెగా చెక్కును మహిళా లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు అఫ్జల్ ఖాన్, వైసీపీ కార్యకర్తల అనుబంధ సంస్థలు జోనల్ ఇంచార్జ్ ఎంకే రత్నకుమారి, కృష్ణవేణి రెడ్డి, ఇతర కార్పొరేటర్లు, మహిళా నాయకురాళు ,, కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, సిఎంఎం హరిప్రసాద్ రెడ్డి, టిఎంసి నాగేంద్ర, సిఓలు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలి:ఎస్పీ

విశాలాంధ్ర-కడపక్రైం : పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ అన్బురాజన్ పోలీసు అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని 'పెన్నార్' పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో డి.ఎస్.పి లు, సి.ఐలతో, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా స్టేషన్ల ఎస్.ఐలతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అతి తీవ్రమైన నేరాలలో త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నిందితులపై ఛార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకునే ప్రాంతాల్లో వాహన దారులను అప్రమత్తం చేస్తూ సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మహిళలపై నేరాలు, రాబరీ, డకాయిట్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలన్నారు. పోక్సో, మహిళలపై జరిగిన నేరాలపై నిర్ణీత సమయంలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకీ త్వరగా తెలుసుకోవాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై ఉక్కుపాదం మోపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులతో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించాలన్నారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు చేపట్టడంతో పాటు నిఘా పెంచాలన్నారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. నిషేధిత గుట్కా, దేశీ అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణాపై దాడులను ముమ్మరం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ప్రొద్దుటూరు ఏ.ఎస్.పి ప్రేర్ణా కుమార్ ఐ.పి.ఎస్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్.పి నీలం పూజిత, ఏ.ఆర్ అదనపు ఎస్.పి ఎస్.ఎస్.ఎస్.వి కృష్ణారావు, డి.పి.ఓ ఏ.ఓ ఎన్.జ్యోతి, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐలు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

విశాలాంధ్ర- పోరుమామిళ్ల : డాక్టర్ ఎస్‌వి ప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐత్రంపేట నందు గల జడ్పీ హైస్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా పరీక్షలకు కావలసిన సామాగ్రిని ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అందజేశారు. డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ పరీక్షా సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా ప్రశాంతంగా ప్రశ్నాపత్రంను ఒకటికి రెండుసార్లు చదివి వచ్చిన జవాబులను రాసిన తర్వాత తదుపరి జవాబులను రాసుకోవాలని అలాగే వేసవి కాలంలో పరీక్షా సమయంలో మజ్జిగ వాటర్ ఎక్కువగా తీసుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కోరారు. పాఠశాల అధ్యాపకులు విజయబాబు. జేమ్స్, పెంచలయ్య మరియు ఇతర అధ్యాపకులు లెక్చరర్ నాగేంద్ర పాల్గొన్నారు. ట్రస్టు సభ్యులు బండి వెంకట సుబ్బయ్య, వసంత రాయలు, శ్రీధర్, నాని, సురేష్ పాల్గొన్నారు.

మార్కెట్ వేలంపాట పూర్తి

విశాలాంధ్ర- యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలో మార్కెట్ గేటు వసూళ్లకు సంబం దించి మంగళ వారం నిర్వహించిన వేలంపాట ప్రక్రియ పూర్తయింది ఎస్. శివశంకర్ రెడ్డి అనే గుత్తేదారు రూ.11.60లక్షల మొత్తంతో కాంట్రాక్టును దక్కించు కున్నారు. వేలంపాటలో ఇరువురు గుత్తేదారులు పోటీపడ్డారు. ఇదిలా ఉండగా మున్సిపల్ అధికారుల సర్కారు పాటగా రూ.11,50,275గా నిర్దేశించగా రూ.11.60లక్షలకు పెంచి కాంట్రాక్టు దక్కించుకోవడం గమనార్హం. కాగా మూడు దఫాలు వేలంపాట వాయిదా పడిన సంగతి విదితమే. నాలుగోమారు మంగళవారం మార్కెట్‌వేలం పాట పూర్తయింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ పుల్లయ్య, ఆర్ఓ గంగిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ స్నేహలత, జూనియర్ అసిస్టెంట్ లక్కా సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలకు వైద్యం అందించండి:ఎంపిపి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గ్రామాలవారీగా మూగజీవాలకు పశువైద్యాధికారులు మూగజీవాలకు వైద్యం అందించాలని, వైద్య అధికారులు పనితీరుపై ఎంపీపీ అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు మూగజీవాల కోసం కేటాయించిన, అదేవిధంగా అంబులెన్స్‌లు ఏర్పాటుచేసిన ఎలాంటి ఉపయోగం లేదన్నారు. ఎంతో మంది వైద్యాధికారులు ఉన్న మూగజీవాలు మాత్రం వింత వ్యాధితో పుణ్యక్షేత్రం పరిధిలో, రోడ్లపై తిరుగుతూ ప్రాణాలు కోల్పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యం విడనాడి మూగజీవాలకు వైద్యం అందించాలని అన్నారు. ఈ విషయంపై జిల్లా సంబంధిత అధికారులతో చర్చిస్తామని అన్నారు. మండల పరిధిలో ఉన్న గ్రామాలవారీగా వైద్యాధికారులు గ్రామాలలోకి వెళ్లి పశువుల యాజమాన్యాలతో మాట్లాడి మూగజీవాలు ప్రాణాలు కాపాడేవిధంగా వైద్య పరీక్షలు అందించాలని అన్నారు. ప్రతి ప్రాధమిక ఆరోగ్య పరిధిలోని గ్రామాలలోకి వైద్యధికారులు గ్రామాలలో పర్యటించి మూగజీవాల వివరాలను సేకరించుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా పుణ్యక్షేత్ర పరిధిలో ఉన్న గోమాతలను వ్యాధికి సంబంధించి ట్రీట్‌మెంట్‌ను అందించి మూగజీవాలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.

ఘనంగా వైఎస్ఆర్‌టీయుసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలోని జిల్లా వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో మంగళవారం వైయస్సార్ టీయుసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష, కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథరెడ్డి, సురేష్ బాబులు పాల్గొని మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చినప్పటినుండి ఎంతోమందికి అండగా నిలిచిందని తెలిపారు. ఎంతోమంది డ్రైవర్లు కష్టపడి తమ సొంత వాహనాలను నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని అటువంటి వారికి వాహన మిత్ర పేరుతో సీఎం జగన్మోహన్ రెడ్డి అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. అనంతరం వైయస్సార్ టి యు సి జిల్లా అధ్యక్షుడు జాషువా మాట్లాడుతూ మా యూనియన్ స్థాపించి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంగా పార్టీ కార్యాలయంలో భారీ ఎత్తున కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు ఏవన్ అంబులెన్స్ అధినేత నాగరాజు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

సిబ్బందిపై మండిపడ్డ పీడీ

సోషల్ ఆడిట్ అంటే తమాషాగా ఉందా

విశాలాంధ్ర-అట్లూరు : సోషల్ ఆడిట్ అంటే తమాషాగా ఉందా అంటూ డ్వామా పీడీ యదుభూషణ్‌రెడ్డి సిబ్బందిపై మండిపడ్డారు. మంగళవారం అట్లూరు మండల స్త్రీశక్తి భవనంలో 17వ సామాజిక తనిఖీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీడీ హాజరై మాట్లాడారు. 2021-22వరకు జరిగిన పనులకు సంబంధించిన పనులపై సామాజిక తనిఖీకి సంబంధించి మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులపై పీడీ సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం పంచాయతీల వారీగా టెక్నికల్, ఫీల్డు అసిస్టెంట్లు ఆయా గ్రామాల్లో జరిగిన పనులపై వివరించారు. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిలో ఒకరికొకరికి కోఆర్డినేషన్ సరిగా లేదన్నారు. రైతులకు సకాలంలో బిల్లుల విషయమై మెటీరియల్ పేమెంట్ బిల్లులపై కొంత మంది ప్రజాప్రతినిధులు సకాలంలో బిల్లులు అందించడం లేదని ఫిర్యాదు చేశారని టెక్నికల్ సమస్య ఉందని టెక్నికల్ అసిస్టెంట్లు బదులిచ్చారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డు అసిస్టెంట్లపై పీడీ మండిపడ్డారు. ఇకపై సకాలంలో బిల్లులు చెల్లించకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అట్లూరు సచివాలయ, ఆర్‌బీకెల బిల్లుల విషయమై పీడీ దృష్టికి తీసుకురాగా తక్షణమే బిల్లులు చెల్లింపుల దిశగా సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు పోతిరెడ్డి రెడ్డయ్య, ఏపీడీ శ్రీనివాసరావు, డీపీఓ యోగాంజనేయరెడ్డి, క్వాలిటీ కంట్రోల్ మెంబర్లు అంజలి, ఏపీఓ పార్వతి, ఈసీ గంగాధర్, క్లస్టర్ పీఓ సుబ్రమణ్యం, ఎస్ఆర్‌పి తిరుమలేష్, ఏఈ నరసరాజు, టెక్నికల్ అసిస్టెంట్ మణికంఠ, విజయ్, శేఖర్, శివ, మధుసూదన్‌రెడ్డి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా

పోలవరం ప్రాజెక్టు ఎత్తు అంగుళం తగ్గినా రాష్ట్రం అట్టుడుకుతుంది

కలెక్టరేట్ వద్ద రెండవ రోజు రిలే నిరాహార దీక్షల ప్రారంభంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి.ఈశ్వరయ్య

విశాలాంధ్ర-కడప రూరల్ : జాతీయ హెూదా కలిగిన పోలవరం ప్రాజెక్టు ఎత్తు అంగుళం తగ్గినా ఆంధ్ర రాష్ట్రం అట్టుడుకుతుంది పోలవరం మంగళవారం స్థానిక కలెక్టరేట్ వద్ద సిపిఐ రిలే నిరాహార దీక్షల ప్రారంభంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య హెచ్చరించారు. నీటి వివాదాలపై ఏర్పాటైన బచావత్ ట్రిబ్యునల్ తీర్పు ప్రకారం, కేంద్ర జల వనరుల సంఘం చేత ఆమోదం తెలపబడి 1980లో శంకుస్థాపన చేయబడి, 2005లో ప్రారంభించబడి, 2014 రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ హెూదా కల్పించబడిన పోలవరం ప్రాజెక్టు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యానికి గురై పూర్తికి నోచుకోకపోగా, సామర్థ్యం తగ్గించే కుట్ర జరుగుతున్నదన్నారు. 150 అడుగుల గరిష్ట నీటిమట్టంతో, 294 టీఎంసీల సామర్థ్యంతో 7.20 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని, కోట్లాదిమందికి తాగునీటిని, 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసే పోలవరం ప్రాజెక్టు అనేకమార్లు సవరించిన తరువాత 2017-18 నాటికి అంచనా వ్యయం 55,656.87 కోట్లలో, జల విద్యుత్తు కేంద్రానికి అయ్యే 4,124.64 కోట్లు మినహా మిగిలిన మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించాల్సి ఉండగా విభజన హామీలను విస్మరిస్తున్న మోడీ ప్రభుత్వం పోలవరం పై రోజుకొక షరతు విధిస్తూ, పార్లమెంటులో రోజుకొక ప్రకటన చేస్తూ నిధుల కేటాయింపుల్లో తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తున్నదన్నారు. రాష్ట్ర విభజన తరువాత కూడా తెలంగాణ లోని 7 పోలవరం ముంపు మండలాలను ఏపిలో కలుపుతూ ఇదే బిజెపి ప్రభుత్వం నిర్ణయం చేయడమంటే విభజన చట్టంచేసే నాటికి 150 అడుగుల ఎత్తు 294 టియంసిల సామర్థ్యంతో నిర్మించేందుకు అవరోధాలు లేకుండా ఉండేందుకు చేసిన నిర్ణయానికి బిజెపి కట్టుబడి లేకపోవడం విచారకరం. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నిర్దిష్ట కాలవ్యవధిలో పూర్తి చేసి పోలవరాన్ని జాతికి అంకితం చేస్తానన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పోలవరాన్ని మోడీకి తాకట్టు పెడుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి కావడం ద్వారా గోదావరి నది జనాలను కృష్ణా బేసిన్ కు తరలించడం ద్వారా కృష్ణా జలాలను కరువు పీడిత రాయలసీమలో చేపట్టిన గాలేరు నగరి, హంద్రీనీవా, తెలుగు గంగ, వెలుగొండ ప్రాజెక్టులకు వీటిని సర్దుబాటు చేసుకునే వెసులుబాటు ఉంటుందన్నారు. పోలవరం సామర్థ్యాన్ని 150 అడుగుల నుండి 90 అడుగులకు కుదించడం వల్ల ప్రాజెక్టు నీటి సామర్థ్యం తగ్గిపోయి బ్యారేజిగా మారి ఆంధ్ర రాష్ట్రం అందులో రాయలసీమ ఎక్కువ నష్టపోతుందన్నారు. ఒకవైపు ఎగువ రాష్ట్రమైన కర్ణాటక బిజెపి ప్రభుత్వం బచావత ట్రిబ్యునల్ తీర్పులకు విరుద్ధంగా ఎగువభద్ర నిర్మాణానికి పూనుకోవడమే కాకుండా కేంద్రంలో బిజెపి ప్రభుత్వ సహకారంతో జాతీయ హెూదా కల్పించడం మే కాకుండా బడ్జెట్లో 5300 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణానికి పూనుకొని రాయలసీమ నోట్లో మట్టి కొడుతున్నారని వాపోయారు. ఇటు కృష్ణా జలాలు, అటు గోదావరి జలాలు రాబట్టడంలో, నీటిపారుదల ప్రాజెక్టుల పూర్తికి నిధుల కేటాయించడంలో నిర్లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. మోడీ జగన్ సర్కార్ ఇరువురు కలిసి రాష్ట్రాన్ని నిలువునా మోసం చేస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్రంలో అన్ని పక్షాలను ఏకం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, కార్యవర్గ సభ్యులు పి కృష్ణమూర్తి, ఎల్ నాగ సుబ్బారెడ్డి, ఆంజనేయులు, సి బషీరున్నిస, సి సుబ్రహ్మణ్యం, పి చంద్రశేఖర్, వీరశేఖర్, పి సుబ్బరాయుడు,జి వేణుగోపాల్, కే.సీ బాదుల్లా, శ్రీరాములు, గంగా సురేష్, మునయ్య, దస్తగిరి, కొమ్మది ఈశ్వరయ్య, నాగేశ్వరరావు, బాల ఓబయ్య, షరీఫ్, రాజు, రమణ, బ్రహ్మం, వలరాజు, పవన్, అంకుశం, భాగ్యలక్ష్మి, కట్టా యానాదయ్య, మైనుద్దీన్, భీమరాజు, రామ్మోహన్ రెడ్డి, ఎస్ సుబ్రహ్మణ్యం, పకీరప్ప, కొండయ్య, బాలచంద్రయ్య, నానేపాటి వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి పునాది ప్రాథమిక హక్కులు

ప్రాథమిక హక్కుల శిక్షణా తరగతుల్లో వైవియూ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి

విశాలాంధ్ర-కడప వైవీయూ : ప్రజాస్వామ్యానికి పునాది ప్రాథమిక హక్కులని, వాటి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని వైవీయు పీజీ కళాశాల ప్రధానాచార్యులు కె. కృష్ణారెడ్డి అన్నారు. వైవీయూ, జాతీయ మానవ హక్కుల కమిషన్, న్యూఢిల్లీ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయంలో మానవ హక్కులపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ శాఖధిపతి, కన్వీనర్‌గా డా.జి.పార్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథి ప్రధానాచార్యులు ఆచార్య కె.కృష్ణారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రజాస్వామ్యం ఫరిడవిల్లాలంటే మానవహక్కులు ప్రజలందరూ వినియోగించుకునేలా ఉండాలన్నారు. హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించడం ప్రథమ కర్తవ్యం అన్నారు. మానవ హక్కుల అమలులో యుఎన్ఓ 2030 నాటికి ఏర్పరచుకున్న 17లక్ష్యాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. హైదరాబాద్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం, సెంటర్ ఫర్ డెవలప్మెంట్ ఎకనామిక్స్ ఆచార్యులు అమీర్‌ఉల్లాఖాన్ మాట్లాడుతూ మన దేశంలో 10 కోట్ల మంది ఆకలితోనే పోతున్నారని, 2020లో 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 5 మిలియన్ల మంది పిల్లలు మరణించారని అంచనాలు ఉన్నాయని జీవించే హక్కు పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. రిసోర్స్ పర్సన్ గా హాజరైన తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పొలిటికల్ సైన్స్ అండ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ఆచార్యులు బి.వి. మురళీధర్, సీనియర్ న్యాయవాది ఎం. చంద్రకాంతమ్మ, ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల కార్యకర్త పి.వరలక్ష్మి, సదస్సు కన్వీనర్ డా.జి.పార్వతి మాట్లాడుతూ శిక్షణలో విలువైన అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఎస్ అండ్ పిఏ శాఖ అధ్యాపకులు డా. ఎ.టి వినయ్‌కుమార్, డా. వై రామయ్య డా. డి.దామోదర్, విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన అధ్యక్షులు పల్లెకొండు సంపత్, ప్రధాన కార్యదర్శి చైతల్యల ఆధ్వర్యంలో ప్రపంచ మేధావి భారత రత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వారోత్సవాల పోస్టర్‌ను కడప నగర ప్రథమ పౌరులు మేయర్ కొత్త మద్ది సురేష్ బాబు గారు ఆవిష్కరణ చేసారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ ఈ దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చిన బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 14 వ తేదీ వరకు అంబేద్కర్ జయంతి వారోత్సవాలు, రాజ్యాంగంపై అవగాహనా, వకృత్వ, వ్యాస రచన పోటీలు పలు సేవా కార్యక్రమంలు నిర్వహించ తలపెట్టడం ఆ మహానీయులు బాబాసాహెబ్ అంబేద్కర్ విశిష్టత స్కూల్ నుంచి కాలేజీ విద్యార్థుల వరకు అవగాహనా కల్పించడం గొప్ప కార్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ మాల మహాసేన కార్యవర్గ సభ్యులు, రత్న కుమారి, సిహెచ్ వినోద్, కొమ్మలపాటి లావణ్య, వసంత్, సునీల్, శ్యాంసున్, శివ, చిన్ని, ఇరగయ్య తదితరులు పాల్గొన్నారు.

స్నిస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలో 'యువశక్తి పారిశ్రామిక అభివృద్ధి'పై సదస్సు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర శివార్లలోని స్నిస్ట్ ఇంజనీరింగ్ కాలేజీలో మంగళవారం సాయంత్రం 3.30 గంటలకు 'యువశక్తి పారిశ్రామిక అభివృద్ధి' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంఎస్ఎంఈ ఛాంబర్ ఆఫ్ కామర్స్ చైర్మన్ డాక్టర్ దాసరి దేవరాజ్ మాట్లాడుతూ మన దేశంలో ఇండస్ట్రీలు స్థాపించుటకు మహిళలు ముందుకు రావాలని కోరారు. ఎవరైనా బిజినెస్ మొదలు పెట్టాలంటే వారికి కమిట్‌మెంట్, రిస్క్ టేకింగ్, సోషల్ రెస్పాన్సిబిలిటి, లక్షణాలు కలిగి ఉండాలని కోరారు. కళాశాల ఫౌండర్ చైర్మన్ రాజోలి వీరారెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో యువత పాత్ర చాలా కీలకమైనదని ప్రతి ఒక్క విద్యార్థి చదువు పూర్తి అయిన తరువాత పరిశ్రమల స్థాపనలో ముందు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపల్ చంద్ర ఓబుల్‌రెడ్డి, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

మిషన్ లెర్నింగ్‌తో ఎన్నో ప్రయోజనాలు

ప్రొద్దుటూరు వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన చార్యులు నాగరాజు

విశాలాంధ్ర-కడప వైవీయూ : మిషన్ లెర్నింగ్ సంబంధించిన అప్లికేషన్లపై లోతైన అవగాహన కంప్యూటర్ ట్రైమ్స్ విద్యార్థులకు అత్యంత ఆవశ్యకమని ప్రొద్దుటూరు వైవియూ వైయస్సార్ ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన చార్యులు సి.నాగరాజు అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయంలో "రీసెంట్ ట్రెండ్స్ ఇన్ మిషన్ లెర్నింగ్, డీప్ లర్నింగ్ అప్లికేషన్స్ "అనే అంశంపై రెండు రోజుల జాతీయ సెమినార్ లో మిషన్ లెర్నింగ్ పై ఆచార్య నాగరాజు అవగాహన కల్పించారు. వైద్యరంగం, బ్యాంకింగ్, పరిపాలన విభాగాల్లో మిషన్ లెర్నింగ్ ఉపయోగపట్ల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ద్వారా వివరించారు.సదస్సులో విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగాధిపతి, కన్వీనర్ డాక్టర్ రెడ్డయ్య, కో కన్వీనర్ ఎంసీఏ సహా ఆచార్యులు డా.కె. శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు బి.సుశీల్ కుమార్, ఎస్. శివ జ్యోత, సి.శ్వేత, జి.అమృతవాణి, డా.బి.జె.కరుణ సాగర్, డా.కె. హనుమంతు నాయక్,పి.కృష్ణయ్య, సి.వి.నారాయణ రెడ్డి,ఎస్.రాజరాజేశ్వరి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నీటిఎద్దడి రాకుండా చూడండి

రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి -కడప జిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : మండలంలోని అన్ని గ్రామాలకు నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కడప జిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాధ్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, కడప జిల్లా జడ్పీచైర్మన్ ఆకేపాటి అమరనాధరెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలం కావడంతో నీరు ప్రధానమని నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులపై ఉందన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు స్థానిక సర్పంచ్‌తో గ్రామ సభలు ఏర్పాటు చేసి ఎక్కడ నీటి ఎద్దడి ఉంది దానిని గ్రహించి నీటి ఎద్దడి లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమానికి ఒంటిమిట్ట ఎంపీపీ గడ్డం జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ బోర్డు డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, సిద్దవటం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముమ్మడి శ్రీధర్‌రెడ్డి, గంగపేరూరు సర్పంచ్ ప్రతినిధి కూండ్ల ఓబుల్‌రెడ్డి, గొల్లపల్లె సర్పంచ్ దున్నూతల లక్ష్మీనారాయణరెడ్డి, కొండమాచుపల్లె సర్పంచ్ శివనారాయణ, కొత్తమాధవరం సర్పంచ్‌ప్రతినిధి పన్నీళ్ల చంద్ర, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత తదితరులు హాజరయ్యారు.

ఆర్థికలావాదేవీలే కాల్పులకు కారణం: ఎస్పీ

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణంలో మంగళవారం జరిగిన కాల్పులకు సంబంధించి ఆర్థికలావాదేవీలే కారణమని ఎస్పీ అన్బురాజన్ వెల్లడించారు. పట్టణంలో బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలో చోటు చేసుకున్న కాల్పుల సంఘటనా స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత్‌కుమార్ యాదవ్, మస్తాన్, దిలీప్‌కుమార్‌ల మధ్య ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్నారు. ఈ ఆర్థికలావాదేవీలకు సంబంధించి గతంలో రూ.1.30లక్షలు మస్తాన్, దిలీప్‌కుమార్‌లు భరత్‌యాదవ్‌కు ఇవ్వాల్సి ఉందన్నారు. ఈ విషయంలో కొంత మంది పెద్దమనుషులు జోక్యం చేసుకుని రూ.1.30లక్షకు రూ.80వేలు చెల్లించేలా ఒప్పందం కుదర్చారన్నారు. ఈ మొత్తాన్ని ఇచ్చేందుకు పెద్ద మనుషుల సమక్షయంలో భరత్‌యాదవ్ అంగీకరించారన్నారు. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం రూ.80లు చెల్లించేందుకు సమయం దాటిపోయిందన్నారు. దీంతో వారి ముగ్గురి మధ్య స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో డబ్బు విషయమై చర్చ జరిగిందన్నారు. డబ్బు చెల్లించని కారణంగా ముగ్గురి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణ వరకు దారితీసిందన్నారు. దీంతో తన వద్ద ఉన్న తుపాకీతో దిలీప్, మస్తాన్‌లపై భరత్‌యాదవ్ కాల్పులు జరిపారన్నారు. తీవ్ర గాయాలపైన ఇరువురిని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం కడపకు తరలిస్తుండగా దిలీప్ మార్గమధ్యలో మృతి చెందారని, మస్తాన్‌ను రిమ్స్‌లో చేర్పించారన్నారు. ఈ సంఘటనపై తాము అన్ని కోణాలలో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. విలేకరుల సమావేశంలో డిఎస్పీ శ్రీనివాసులు, కడప అడిషనల్ డీఎస్పీ, ఎస్ఐలు పాల్గొన్నారు.

మట్కా నిర్వహణలో తేడా రావడంతోనే కాల్పులు

పోలీస్ అధికారులపైనా సమగ్ర విచారణ జరిపించాలి

శాసన మండలి సభ్యుడు రామగోపాల్‌రెడ్డి డిమాండ్

విశాలాంధ్ర-పులివెందుల టౌన్: పులివెందుల పట్టణ నడిఒడ్డున మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల సంఘటనకు మట్కా నిర్వహణలో తేడా వచ్చిన ఆర్థికలావాదేవీలే ప్రధాన కారణమని శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ఆరోపించారు. అందుకు భరత్‌యాదవ్‌కు తుపాకీ ఇవ్వడంలో కీలకపాత్ర పోషించిన అర్బన్ సీఐ రాజు పాత్రపై కూడా మరింత లోతుగా విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భరత్‌కుమార్‌యాదవ్ విలేకరి ముసుగులో అనేక అరాచకాలకు పాల్పడుతున్నారన్నారు. పులివెందుల పోలీస్ అధికారుల సహాయ సహకారాలతో నాలుగు నెలల క్రితం భరత్‌యాదవ్, దిలీప్‌కుమార్, మస్తాన్‌లు కలిసి మట్కా కంపెనీని ప్రారంభించారన్నారు. ఈ మట్కా నిర్వహణలో ఆర్థికలావాదేవీలు పొడచూపడంతోనే కాల్పుల వరకు దారితీసిందన్నారు. రెండు నెలల క్రితం వైసీపీకి చెందిన ఓ ప్రజాప్రతినిధికి భరద్‌యాదవ్‌కు మధ్య గొడవ చోటుచేసుకుందన్నారు. ఆ రోజే ఆ ప్రజాప్రతినిధిని చంపాలని భరత్ నిర్ణయించుకున్నారని తెలిపారు. అయితే ఆ ప్రయత్నం విఫలమైందన్నారు. ఈ గొడవ కారణంగా తుపాకీని పోలీసులు స్వాధీనం చేసుకున్నారన్నారు. అయితే మళ్లీ రివాల్వర్ భరత్ యాదవ్‌కు ఎందుకు ఇచ్చారో చెప్పాలని ఆయన పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు. తాను ఇటీవల శాసన మండలి సభ్యుడిగా ఎన్నికయ్యాయని, తనకు రక్షణ కల్పించాలని పది రోజులుగా కోరుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోలేదని వాపోయారు. ఈ మధ్యకాలంలో పులివెందుల ప్రాంతంలో పోలీస్ అధికారి చొరవతో మట్కా విచ్చలవిడిగా సాగుతోందన్నారు. ఈ వ్యవహారాంలో కీలకపాత్ర పోషించిన సీఐపై కూడా విచారించి చర్యలు తీసుకోవాలని రామగోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు.

మహిళా పక్షపాతి సీఎం వైఎస్ జగన్

ఎమ్మెల్యే మేడా, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్ట మండలం వెలుగు ఆఫీస్ ఆవరణలోనూ ఒంటిమిట్ట గ్రామీణ ప్రాంత ప్రాంతాలు సిద్ధవటం మండల గ్రామీణ ప్రాంతాలు నందు మంగళవారం గ్రామీణ వెలుగు మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైయస్సార్ ఆసరా మూడో విడత వారోత్సవాల కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి పాల్గొన్నారు.తొలుత అనంతరం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే, డ్వాక్రా పొదుపు సంఘ మహిళలు పాలాభిషేకం చేశారు. అనంతరం డ్వాక్రా పొదుపు సంఘాల మహిళలకు వైయస్సార్ ఆసరా చెక్కును రాజపేట శాసనసభ్యులు మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం మహిళా సాధికారతకు కృషి చేస్తుందని, ఆసరా ద్వారా మహిళా సాధికారత మరింత మెరుగుపడి గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాలలోని పేద మహిళల ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది వారి కుటుంబాలు ఆనందంగా ఉండాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆసరా పథకం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ డబ్బును ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ లక్షాధికారులు కావాలనే మంచి ఆలోచనతో ఈ పథకాన్ని అమలుచేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల ఎంపీపీ జనార్దన్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ డైరెక్టర్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముమ్మడి శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ శివ నారాయణ, సర్పంచ్ లక్ష్మీనారాయణ రెడ్డి, సర్పంచ్ ఓబుల్ రెడ్డి, ఎక్స్ సర్పంచ్ కె.వి సుబ్బయ్య, ఒంటిమిట్ట మండల కన్వీనర్ గజ్జల శ్రీనివాసులు రెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, ప్రభాకర్ రాజు, సింగల్ విండో అధ్యక్షులు, ఎంపీటీసీ ముమ్మడి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం

విశాలాంధ్ర-సిద్దవటం : ఎస్పీబీవీడీ సభా హై స్కూల్ పార్వతీపురం నందు, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా సిద్దవటం ఎంఈఓ శంకరయ్య, పాఠశాల హెడ్ మాస్టర్ ఎం.డి మధుసూదన్, ఏ.వి.ఎస్. ఓరియంటల్ స్కూల్ హెడమాస్టర్, వరప్రసాద్, జి.వి ఎస్. హెడమాస్టర్, జె. మల్లికార్జున, వార్డెన్ రాజునాయక్, యాజమాన్యం అధ్యక్షులు ఎం.డి. ప్రసాద్, మరియు ఇతర కమిటీ సభ్యులు పాల్గొని ఐ.ఈ.ఆర్.టి టీచర్ బి. పద్మావతి, రామకేశవ పిల్లకు పరీక్షలకు సంబందించిన మంచి సలహాలు అందజేసారు. ఈకార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే మేడా

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డి మానవత్వాన్ని మరోసారి చాటుకున్నారు. మంగళవారం సీతారాముల కళ్యాణ వేదిక ప్రాంగణాన్ని పరిశీలించడానికి ఆయన వెళ్లినప్పుడు అక్కడికి ఒక వికలాంగుడు రైలు ప్రమాదంలో రెండు కాళ్లు పోగొట్టుకొని ఇబ్బంది పడుతున్నానని ఆపరేషన్ చేయించుకోవాలని ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే చలించిన ఎమ్మెల్యే మేడ వెంకట మల్లికార్జున రెడ్డి ఆ వికలాంగునికి పదివేల రూపాయలు నగదు ఇవ్వడం జరిగింది.

కోదండరామస్వామివారి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామివారి ఆలయంలో మంగళవారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో మార్చి 31 నుండి ఏప్రిల్ 8వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి అర్చన నిర్వహించారు. ఉదయం 8 నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 11.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో నటేష్ బాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్, ధనంజయులు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి శ్రీ ఏరువాకమ్మ జాతర

ఆరు రోజుల పాటు ఉత్సవాలు



విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక శ్రీ ఏరువాక గంగమ్మ తల్లి జాతర (ఆవులపబ్బం) మహెూత్సవ కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. బుధవారం ఉదయం 6 గంటలకు గ్రామ దేవతలకు పూజలతో జాతరకు అంకురార్పణ జరుగనుంది. 8 గంటలకు నడిఊరులోని తుపాకుల ఓబుల్‌రెడ్డి ఇంటి వద్ద బొల్లేవు పూజలతో గ్రామ ప్రవేశం జరుగుతుంది. ఉత్సవాల నేపథ్యంలో పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన అమ్మవారి విద్యుత్ ఫ్లెక్సీలు రాత్రి సమయాల్లో భక్తులను ఆకట్టుకున్నాయి. ఎర్రగుంట్ల పురపాలికలో తొలిసారి ఇలాంటి హెూర్డింగ్‌లు దర్శనం ఇవ్వడంతో భక్తజన సంద్రంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయ సేవా సమితి నిర్వాహకులు ఆటో ద్వారా మైకు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. పుర ప్రజలు ఆవుల పబ్బాన్ని ఘనంగా నిర్వహించుకునేందుకు తగు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

మొక్కల పెంపకం ఆవశ్యం

విశాలాంధ్ర-వేంపల్లె: పర్యావరణ సమతుల్యతకు మొక్కల పెంపకం ఆవశ్యకమని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కో ఆర్డినేటరు డాక్టర్ ఓబులరెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారముగా హరిజనవాడలోని ప్రాథమిక స్కూల్ సమీప ప్రాంతంలో వైయస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ప్రత్యేక శిబిరం ద్వారా మొక్కలు నాటడం జరిగినది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబులరెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతకు మొక్కలను నాటుట పెంచుట పరిరక్షించుట ఎంతో ఆవశ్యకమని వాలంటీర్లకు కాలనీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా 50 మొక్కలను నాటుటకు గుంతలను త్రవ్వి మొక్కలు నాటడం జరిగినది. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, అధ్యాపకులైన డాక్టర్ సి మల్లేశ్వరమ్మ, శ్రీకాంత్ రెడ్డి వినోద్, ప్రసాద్ పాల్గొన్నారు.

వాటర్‌కూలర్ ఏర్పాటు

విశాలాంధ్ర- పులివెందుల టౌన్: పులివెందుల మునిసిపాలిటీ పరిధిలోని బాకరా పురం సచివాలయం నందు కౌన్సిలర్ రాజశేఖర్ రెడ్డి గారు తన సొంత నిధులతో సచివాలయ ఉద్యోగులకు కార్యాలయానికి విచ్చేసే ప్రజలకు వేసవి దాహార్తి తీర్చుటకు వాటర్ కూలర్ డిస్పెన్సర్ ఏర్పాటు చేశారు. వాటర్‌కూలర్‌ను మునిసిపల్ చైర్మెన్ వరప్రసాద్ ప్రారంభించారు. వేసవిలో దాహార్తిని తీర్చేందుకు వాటర్‌కూలర్ ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. ప్రతి ఒక్కరూ రాజశేఖర్‌రెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌లు రాజశేఖర రెడ్డి, పార్నపల్లి కిషోర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గండిక్షేత్రంలో..

గండిక్షేత్రంలో భక్తుల దాహార్తిని తీర్చేందుకు మంగళ వారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈవో ముకుందరెడ్డి మాట్లాడుతూ వేసవి కావడంతో దప్పిక ఎక్కువగా ఉంటుందన్నారు. శీతలపానీయాలు సేవించినా దప్పిక తీరదు. ఇలాంటి సమయంలో సగటు మనిషికి ఎండ, ఉష్ణం నుంచి ఉపశమనం లభించాలంటే చలివేంద్రం ఎంతో అవసరమన్నారు. అందులో మట్టి బానల ద్వారా చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప విషయమన్నారు. వేసవి ముగిసే వరకు చలివేంద్రం కొనసాగు తుంద ని, భక్తులు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆసరా మూడో విడత ప్రారంభం

విశాలాంధ్ర- తొండూరు: తొండూరులో మంగళవారం వైఎస్సార్ ఆసరా మూడో విడత కార్యక్రమాన్ని వైసీపీ మండల ఇన్‌చార్జి వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైఎస్ మదు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ ఆసరా పథకం దిగ్విజయంగా సాగుతోందన్నారు. ఆసరా మూడో విడత నిధులు జారీచేయడంతో అక్కచెల్లెమ్మల మోములో చిరునవ్వు కన్పిస్తుందన్నారు. మహిళా సాధికారతే వైసీపీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ డైరెక్టరు సురేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీవో, ఎంపీపీ, సర్పంచు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్వజస్థంబం, మండల పూజ

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల వారి ఆలయం నందు ధ్వజస్థంబం ఏర్పాటుచేసి 41రోజులు కావడంతో మంగళవారం ఆలయం నందు ధ్వజస్థంబం, మండల ప్రత్యేక పూజలను ఆలయ మేనేజర్ ఆధ్వర్యంలో ఫిట్‌పర్సన్, జిల్లా దేవదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి పర్యవేక్షణలో వేద పండితులు, దివంగత మఠాధిపతులు కుమారులు వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య, వీరభట్లమయ్య, దత్తాత్రేయతో పాటు దివంగత మఠాధిపతులు రెండవ భార్య మారుతీమహాలక్షుమ్మ వారి కుమారులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ధ్వజస్థంబ దాతలు కూడ ప్రత్యేక పూజలో పాల్గొని ఉదయం నుండి గణపతి పూజ, ప్రత్యేక హెూమంలు కార్యక్రమాన్ని చేపట్టారు. పలువురు భక్తులు కూడ ఈ కార్యక్రమంలో వేద పండితులు, భక్తులు పాల్గొని పూజలు అందుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు.

విశాలాంధ్ర



అన్నమయ్య జిల్లా

బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యం

ఎన్నారై టిడిపి నాయకులు ఓలేటి రెడ్డయ్య చౌదరి

2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరవేస్తాం

విశాలాంధ్ర -రాజంపేట: బడుగు, బలహీన వర్గాల అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని ఎన్నారై టిడిపి కువైట్ హవల్లి గవర్నరేట్ కోఆర్డినేటర్ ఓలేటి రెడ్డయ్య చౌదరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళు అనే నినాదంతో సినీనటుడు నందమూరి తారకరామారావు.. 1982 మార్చి 29న రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి, తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందన్నారు. పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే.. అంటే 1983 జనవరిలో తొలి సార్వత్రిక ఎన్నికలు ఎదుర్కొని ఆ ఎన్నికల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. 294 స్థానాలకుగానూ, 203స్థానాలు దక్కించుకొని, ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ఎన్టీ రామారావు చరిత్ర సృష్టించారు, ఈ సుదీర్ఘ రాజకీయ చరిత్రకు 41 ఏళ్లు నిండాయన్నారు. నాటి నుంచి నేటివరకు మొత్తం 9సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొన్న టీడీపీ.. 5 సార్లు అధికారంలోకి వచ్చి, 21 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగానే పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారంలోకి రావడం తధ్యమన్నారు. వైసిపి పాలనలో ప్రజలు విసిగెత్తిపోయి చంద్రబాబు పాలనను కోరుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల జరిగిన పశ్చిమ రాయలసీమ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యే కోటా ఎన్నికల్లోను తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయం సాధించి ప్రభంజనం సృష్టించడం జరిగింది అన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం రోజు అంగరంగ వైభవంగా చేయాలి

విశాలాంధ్ర-పీలేరు:-తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని కోరుతూ ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు ఆపార్టీ నాయకులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వ విఖ్యాత నట సార్వభౌమ పద్మశ్రీ నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి 41 సంవత్సరాలు పూర్తి చేసుకుని 42 వ సంవత్సరంలో అడుగుపెడుతున్న నేపథ్యంలో పట్టణ నాలుగు రోడ్ల కూడలిలో అత్యంత వైభవంగా ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ముస్లిం మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి యంబ హనీఫ్, సర్పంచ్ రెడ్డి వారి ప్రతాప్ కుమార్ రెడ్డి, పులి సత్యనారాయణరెడ్డి, లాయర్ రాంప్రసాద్ రెడ్డి, సహదేవరెడ్డి, వై ఆదినారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏతూరు చెరువు మాయం-పట్టించుకోని రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-రామసముద్రం: మండలంలోని పూలపాడు పంచాయతీ దిన్నిపల్లె వద్ద ఉన్న ఏతూరు చెరువు మాయమైపోయిందని ఆయకట్టు రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు చెరువు రోజు రోజుకి తన స్వరూపాన్ని కోల్పోయి వ్యవసాయ భూమిగా మారు తోంది రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదని దీనితో కబ్జాదారులు రెచ్చిపోతున్నారని ప్రజలు మండిపడుతున్నారు చెరువు నుండి అక్రమంగా మట్టిని సైతం తరలిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడు ఇప్పటికైనా సంబంధితఅధికారులు స్పందించి దురాక్రమణ నుండికాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు

అభివృద్ధి పనునులు శరవేగం -కొత్త ఈద్‌గాలో బోరు డ్రిల్లింగ్ పనులు

విశాలాంధ్ర-కలికిరి :(పీలేరు):కలికిరి పట్టణానికి కొత్తగా ఎంపీ మీదున్ రెడ్డి సొంత నిధులతో మంజూరు అయినా ఈద్ గా ప్లేస్ లో మండల నిధులతో, గత నెలలో ఎంపీ సొంత నిధులతో స్థలం తీసి ఇచ్చిన సంగతి తెలిసిందే, ఆ ప్రదేశంలో మైనారిటీ నాయకుడు వేంపల్లి బావాజీ ఆధ్వర్యంలో లో నీటి కొరకు బోర్ వేయడం జరిగింది, అలాగే అన్ని మజీద్ లలో అభివృద్ధి కార్యక్రమం లు బావాజీ దగ్గరుండి చూసుకుని పనులు సరవెగంగా చేయిస్తూ ఉండటం తో పలువురికి మన్ననలు పొందుతున్నారు, గత ప్రభుత్వం లో ఎన్నడూ ఈ విధముగా మేము చూడలేదు మాట ఇస్తారు కానీ నిధులు ఇవ్వకూడదు చేసారు యమ్ పి మిథున్ రెడ్డి మాత్రమే ఇచ్చిన మాట ప్రకారం నెరవేర్చారు అన్ని మసీదుల పెద్దలు తెలిపారు, ముస్లిం సమాజానికి సకల సౌకర్యాలు కల్పిస్తున్న మీదున్ రెడ్డి గురించి ముస్లిం పెద్దలు పార్థనాలు చేసారు ఈ కార్యక్రమం లో వైసీపీ మైనారిటీ కార్యదర్శి ఆగమొయినిద్దీన్, షఫీ, కరీముల్లా, కేజీఏన్, అలీ హాజరత్, ఫయాజ్, ఖాదర్ వల్లి, రెడ్డి బాషా, సాదిక్, శివాజీ పాల్గొన్నారు

పట్టణ పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పురపాలక సంఘం పరిధిలో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ పారిశుధ్య విభాగం అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన పురపాలక అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల హెూజరును, మస్టర్ పుస్తకాలను పరిశీలించారు.కార్మిక యూనియన్ నాయకులు,కార్మికులతో మాట్లాడి సమస్యలపై చర్చించారు. కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తానని వారితో కమిషనర్ అన్నారు. అనంతరం పట్టణ శివార్లలో శెట్టి వాండ్ల పల్లె రోడ్ నందు ఉన్న డంపింగ్ యార్డు ను పరిశీలించారు. ప్రతి రోజూ ఆటోలు,ట్రాక్టర్ ల ద్వారా ఈ మేరకు వ్యర్థం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్యం పట్ల శ్రద్ధ పెట్టి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జున, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ సభాభవన నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:రాయచోటి మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో నిర్మాణ దశలో ఉన్న మున్సిపల్ సభాభవన నిర్మాణపనులును మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులుతో కలసి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు.రూ 1.50 కోట్ల ప్రత్యేక నిధులుతో ఫర్నీచర్, సెంట్రల్ ఏసి ల ఏర్పాట్లకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులుకు శ్రీకాంత్ రెడ్డి సూచించారు.

చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : చిరుధాన్యాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సిడిపిఓ పద్మావతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలో పోషణ్ పక్వాడపై అంగన్వాడి వర్కర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శక్తిని ఇచ్చే చిరుధాన్యాలను ఉపయోగిస్తే ఆరోగ్యకరంగా ఉంటారని రాగులు సజ్జలు గోధుమలు వేరుశనగలు ఇలాంటి పిండి పదార్థాలు ఉపయోగిస్తే మంచి ఆరోగ్యకరంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న బాలామృతం మూడు నుంచి ఆరు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఈ ఆహారాన్ని తప్పకుండా అందించాలన్నారు. రక్తహీనత ఉన్న పిల్లలకు చికీలు పాలు గ్రుడ్లు ఆకుకూరలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు అరుణ్ కుమారి పద్మజ తులసమ్మ దావీ డిపిఓ లతా ప్రాజెక్ట్ అధ్యక్షరాలు సుకుమారి అంగన్వాడి వర్కర్లు పాల్గొన్నారు.

నేడు తెదేపా ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి తెలుగుదేశం పార్టీఆవిర్భావ దినోత్సవ వేడుకలను సుండుపల్లెలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కళ్ళే రెడ్డెప్ప, తెదేపా మండల క్లస్టర్ ఇంచార్జ్ తాతినేని శివకుమార్ నాయుడు తెలిపారు. బుధవారం నిర్వహించే తెదేపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలభిషేకం, పాలాభిషేకం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పార్టీ అభిమానులకు స్వీట్స్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు మండలంలోని తెదేపా నాయకులు, కార్యకర్తలు పార్టీ అభిమానులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ మన పార్టీ పెద్ద పండుగైన ఆవిర్భావ దినోత్సవ వేడుకులకు తరలిరావాలని వారు కోరారు.

ప్రజల హృదయాల్లోకి టిడిపి చేరేలా పార్టీ ఆవిర్భావ దినోత్సవాలు

విశాలాంధ్ర -రాజంపేట: బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగుదేశం పార్టీ. నేడు 40 వసంతాలను పూర్తిచేసుకుని 41 వ వసంతంలోకి అడుగు పెడుతోంది. ఈ అలుపెరగని రాజకీయ ప్రస్థానంలో ఎన్నో మైలు రాళ్లను దాటుకుని ముందుకు సాగుతోంది. ఎన్నో విజయాలను అందుకునిమరెన్నో సంక్షోభాలను దాటుకుని ముందుకు సాగుతోంది. 1982 మార్చి 29న ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఎన్టీఆర్ తొలి ప్రసంగంలో 'శ్రామికుడి చమట చుక్కల్లో నుంచి.. కార్మికుడి కరిగిన కండరాల్లో నుంచి.. రైతు కూలీల రక్తంలో నుంచి నిరుపేదల కన్నీటి చుక్కల నుంచి కష్టజీవుల కంటి మంటల్లో నుంచి అన్నార్థుల ఆక్రందనలోనుంచి పుట్టింది ఈ తెలుగు దేశం' అంటూ.. నోటిమాటగా ప్రారంభమైన టీడీపీ.. స్థాపించిన తొమ్మిదినెలల్లోనే అధికారాన్ని కైవసం చేసుకుని ఓ చరిత్రను సృష్టించింది. అంతేకాదు 13వ లోక్ సభలో 29లోక్ సభ స్థానాలు సాధించి.. రెండో అతిపెద్ద పార్టీగా జాతీయ స్థాయిలో ప్రధాన ప్రతిపక్షంగా వ్యవహరించింది. నేషనల్ ఫ్రంట్ నేతృత్వంలో కేంద్రంలో ప్రభుత్వాన్ని నడిపింది. ఇక చంద్రబాబు యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా జాతీయ రాజకీయాల్లో చంద్రబాబు చక్రం తిప్పారు. అలా ప్రారంభమైన ప్రస్థానం ఇంకా కొనసాగుతోంది.

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో సినీనటుడు నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న స్వర్గీయ నందమూరి తారకరామారావు రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చి, తెలుగుదేశం పార్టీని ప్రకటించి. స్థాపించిన 9 నెలల్లోనే.. అంటే 1983 జనవరిలో తొలి సార్వత్రిక ఎన్నికలు ఎదుర్కొని ఆ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం మొత్తం 294 స్థానాలకుగానూ, 203 స్థానాలు దక్కించుకొని, ఆంధ్రప్రదేశ్‌లో తొలి కాంగ్రెసేతర ముఖ్య మంత్రిగా ఎన్టీ రామారావు చరిత్ర సృష్టించారు, ఈ సుదీర్ఘ రాజకీయ చరిత్రకు 40 ఏళ్లు నిండాయి. నాటి నుంచి నేటివరకు మొత్తం 9సార్వత్రిక ఎన్నికలను ఎదుర్కొన్న టీడీపీ.. 5 సార్లు అధికారంలోకి వచ్చి, 21 ఏళ్లు అధికారంలో బడుగు, బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందన్నారు.

ఎత్తర జెండా.. ప్రజల హృదయాల్లోకి చేరాలా..

రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తెలుగుదేశం పార్టీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఎత్తర జెండా..ప్రజల హృదయాల్లోకి టిడిపి చేరేలా అంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఇటీవల జరిగిన పట్టభద్రుల, ఎమ్మెల్యే కోటా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంతో వారి ఆనందాలకు హద్దులు లేవు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని నేతలు పేర్కొంటున్నారు.

మహనీయుని ఆశయ సాధన కోసం కృషి:

టిడిపి సీనియర్ నేత చమర్తి జగన్మోహన్ రాజు

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాలకు అనుగుణంగానే తెలుగుదేశం పార్టీ బలోపితానికి శక్తి వాంఛన లేకుండా కృషి చేయడం జరుగుతుందన్నారు. రాజంపేట నియోజక వర్గం లో ద్వితీయ శ్రేణి నాయకులను కలుపుకొని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేస్తామన్నారు. తెలుగు ప్రజల హృదయాలలో మహనీయుడు నందమూరి తారక రామారావు చెరగని ముద్ర వేసుకోవడం జరిగిందన్నారు.

సంక్షేమ పథకాల అభివృద్దే టిడిపి లక్ష్యం: బత్యాల

సంక్షేమ పథకాల అభివృద్దే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జి బత్యాల చెంగల్ నాయుడు పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల హృదయాలలో చిరస్థాయిగా మిగిలిపోయాయన్నారు. అధినేత చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో కూడా అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించారన్నారు.

ఆకేపాటి సేవలు స్ఫూర్తిదాయకం:కలెక్టర్

విశాలాంధ్ర-రాజంపేట : జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి సేవలు స్ఫూర్తిదాయకమని, ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తెలియజేశారు. అమర్ నాథ్ రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ అన్నమయ్య ప్రతినిధులు 100 మంది టీబీ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని మంగళవారం వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ గిరిశా పిఎస్ ఆరు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను ఆయన చేతుల మీదుగా వ్యాధిగ్రస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాధికి గురై మానసికంగా కృంగుబాటుకు గురై ఉన్నవారికి నేనున్నానంటూ దత్తత తీసుకొని చేయూతనందించి వారిలో మనోధైర్యాన్ని నింపిన జడ్పీ చైర్మన్ మానవత్వం ప్రశంసనీయమని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది ముందుకు వచ్చి అన్నమయ్య జిల్లాను క్షయ రహిత జిల్లాగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మున్సిపల్ చైర్ పర్సన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ అన్నమయ్య ప్రతినిధులు గురు ప్రతాపరెడ్డి, పోలి మురళి రెడ్డి, జనార్దన్ రెడ్డి, మిరియం శ్రీనివాసులు, ఓ.శివారెడ్డి, డిఎంహెచ్ఓ, డిప్యూటీ డిఎంహెచ్ఓ చెన్న కృష్ణ, సూపర్వైజర్ జయప్రకాష్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పల్లె వైద్యానికి కొత్త జీవం తెచ్చిన ముఖ్యమంత్రి :ఎమ్మెల్యే

విశాలాంధ్ర-రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని 104 సంచార వాహన సేవలను పల్లె ప్రాంతాలకు విస్తరించి కొత్త జీవం తెచ్చారని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు కొనియాడారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద మంగళవారం 104 వైద్య సంచార వాహనానికి ఎమ్మెల్యే పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకున్నదన్నారు. ఏప్రిల్ 6 నుండి ఫామిలీ డాక్టర్ పథకాన్ని కూడ విజయవంతంగా ప్రారంభించనున్నామన్నారు. వైద్యులు గ్రామాలకు వచ్చి అక్కడి రోగులకు వివిధ రకాల పరీక్షలు చేసి చికిత్సలు అందించి, విలువైన మందులు కూడా ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని స్థానిక గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తాసిల్దారు బి. రామమోహన్, ఎంపిడిఓ సిహెచ్ నాగార్జున రావు, అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ప్రభుత్వ వైద్య అధికారులు కృష్ణ చైతన్య, ఆయేషా, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, సర్పంచి బుడిగి శివయ్య, ఉపసర్పంచి తోట శివసాయి, ఎంపిటిసి నూక మహేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజేశ్వరి, కసరం అరుణ, మండల సర్వేయర్ సుదర్శన్, వెంకటరెడ్డిపల్లి సర్పంచ్ నాయని హరికృష్ణ రెడ్డి, బొజ్జవారిపల్లి ఉపసర్పంచి దాడిశెట్టి సిద్ధూ, నరసరాంపేట వార్డు మెంబర్ సింగమాల వినోద్ కన్నా, వైఎస్ కరీముల్లా మారెళ్ళ చందు, 104 అంబులెన్స్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దారు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా కలెక్టర్, రాజంపేట సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం తాసిల్దారు బి రామమోహన్ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల నుండి వివిధ పనులపై తాహశీల్దారు కార్యాలయానికి వచ్చే వారికి దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. మార్చి, ఏప్రిల్, మే నెలలో ఎండ వేడిమి వడగాల్పులుకు వడదెబ్బ తగలకుండా ముందస్తుగా చలివేంద్రాన్ని ప్రారంభించామన్నారు. చలివేంద్రంలో ఏర్పాటు చేసిన మంచినీటిని వృధా చేయకుండా దాహార్తిని తీర్చుకోవా లన్నారు. చేతులు, ముఖాలు కడుక్కోవడానికి చలి వేంద్రంలోని మంచినీటిని వాడరాదన్నారు. దాహార్తిని తీర్చుకో వడానికి మాత్రమే చలివేంద్రంలో మంచినీటిని ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని అన్ని పంచాయతీలలో స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో చలివేంద్రాలను ఏర్పాటు చేయడా నికి ఆదేశించామన్నారు.ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాసిల్దారు మానస, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, మండల సర్వేయర్ సుదర్శన్, సీనియర్ అసిస్టెంట్ మల్లికార్జున్ రెడ్డి, విఆర్ఓలు, ముదాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళల అభివృద్దే జగనన్న లక్షం:కొరముట్ల

విశాలాంధ్ర -చిట్వేలి : మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రతి మహిళ అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వైఎస్సార్ ఆసరా పథకాన్ని మంగళవారం నాడు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని వేమన కళా శేత్రం నందు ఎమ్మెల్యే కొరముట్లా శ్రీనివాసులు ముఖ్య అతిథిగా హాజరై ఆసరా చెక్కును మహిళలకు అందజేయడం జరిగింది. ఎన్నికల వాగ్దానాలతో భాగంగా డ్వాక్రా మహిళలకు విడతల వారీగారుణ మాఫీ చేస్తామని సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట ఇవ్వడం జరిగిందనీ మూడవ విడత గా మూడు కోట్ల పదహైదు లక్షల డెబ్బై వేల నాలుగు వందల ఇరవై నాలుగు రూపాయల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా మహిళా సంఘాలకు అందజేయడం జరిగింది. ఆ కార్యక్రమంలో ఎంపీపీ చంద్ర ఉప ఎంపీపీ సుబ్రమణ్యం రెడ్డి ఎల్ వి మోహన్ రెడ్డి ఎం ఆర్ ఓ మురళీకృష్ణ ఎం పి డి ఓ మోహన్ ఏ పి ఓ చంద్రకళ అన్నిశాఖల అధికారులు మండలంలోని డ్వాక్రా మహిళలు ప్రజలు పాల్గొన్నారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యస్ ఐ సుభాష్ చంద్రబోస్ మరియు సిబ్బంది గట్టి భద్రతా చర్యలు చేపట్టారు.

సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు: టీడీపీ నేత రవిచంద్రా రెడ్డి

విశాలాంధ్ర-పీలేరు:- సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు"అదే తెలుగుదేశం నినాదమని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ కార్యవర్గ కార్యదర్శి,టీడీపీ నేత రవిచంద్రా రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలాడుతు ఆంధ్రుల ఆరాధ్య దైవం, నటకిరీటి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు "సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపించి 41వసంతాలు పూర్తి చేసుకుని 42వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగానేడు బుధవారం ఉదయం 10 గంటలకు పీలేరు తెలుగుదేశంపార్టీ కార్యాలయం (వేణుమహల్ థియేటర్)లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుపబడును. అలాగే కెవి. పల్లి మండలంలో అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రసాద సామాగ్రి సరఫరాకు కొటేషన్లు ఆహ్వానం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రెడ్డమ్మ దేవత దేవస్థానమునకు సంబంధించి లడ్డు ప్రసాదం తయారీ సామాగ్రి ,పూజా సామాగ్రి, ప్రసాదం తయారీ సామగ్రి వస్తువులు సరఫరా కొరకు ఆసక్తిగల దుకాణదారులు తమ కొటేషన్లు ఏప్రెల్ 1వ తేదీ లోపు దేవస్థాన కార్యాలయము నందు సమర్పించవలసినదిగా మరియు ఇతర వివరము లకు దేవస్థాన కార్యాలయం నందు సంప్రదించాలని ఆలయ చైర్మన్ టి నరసింహారెడ్డి , ఈవో మంజుల తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రి, కుమారులకు తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-రామాపురం : మండలంలోని చిత్తూరు కర్నూలు జాతీయ రహదారిలోని బీసీ కాలనీ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రి తనయులకు తీవ్ర గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. రాయచోటి వైపు నుంచి కడప వైపు వెళ్తున్న టి ఎన్ 23 ఏ యం 0471 నెంబర్ లారీ ఎదురుగా వస్తున్న ఏపీ 04 బీకే 0816 టూవీలర్‌ను ఢీ కొనడంతో స్కూటర్లో ప్రయాణిస్తున్న సూరి (26) తనయుడు భరత్ (4)కు తీవ్ర గాయాలయ్యాయి. పళ్ళు ఊడిపోయినట్లు పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న రామాపురం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని 108 వాహనంలో చికిత్స నిమిత్తం రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సూరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాపురం ఎస్సై కొండారెడ్డిపల్లి తెలిపారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు చేయూత

విశాలాంధ్ర-పీలేరు: పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్ మరియు వాసవి కపుల్స్ క్లబ్ సంయుక్తంగా పీలేరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు 20 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఒక నెలకు సరిపడా పోషక విలువలు గల ఆహారమును ఈ విధంగా ఆరు నెలలపాటు అందించవలసి ఉంటుందని వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ తెలిపారు.దీనికిగాను మంగళవారం 20 మందికి ఒక నెల కు సరిపడా పోషక ఆహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమమునకు గవర్నమెంట్ హాస్పిటల్ పీలేరు డాక్టర్ చంద్రశేఖర్ (టీబీ నివారణ అధికారి) మరియు మోహన్ మరియు వారి బృందం అలాగే వాసవి క్లబ్ గ్రేటర్ ప్రెసిడెంట్ జూటూరు అరవింద్ సెక్రటరీ ఆమూరి శివఫణేష్ మరియు వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ ఆమూరి మహిధర్ సెక్రటరీ బబొగ్గరపు వెంకట సురేష్ ట్రెజరర్ ఆమూరి శంకర్ నాథ్ మరియు సభ్యులు చింతల వంశీ కొత్త కృష్ణమూర్తి బచ్చు రవి, జయ గోపాల్, కృష్ణమూర్తి టీచర్, అమరాసత్యం, సాయి జస్వంత్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును ప్రారంభించిన సర్పంచ్

విశాలాంధ్ర-నందలూరు :: నందలూరులో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకును ఏర్పాటు చేయడం అభినందనీయమని నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు. మంగళవారం నందలూరు ఆర్ఎస్‌రోడ్‌లో ఏర్పాటుచేసిన హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు శాఖను జంబు సూర్యనారాయణ ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సూర్యనారాయణ మాట్లాడుతూ నందలూరు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వ్యక్తిగత రుణాలు వాహన రుణాలు ఇంటి రుణాలు, అనేక రకాల రుణాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. నందలూరులో ఉన్న అన్ని బ్యాంకులు కన్నా మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం సర్పంచ్ జంబు సూర్యనారాయణతో పాటు పలువురుని బ్యాంకు సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల మేనేజర్ కిరణ్ కుమార్. నందలూరు బ్రాంచ్ మేనేజర్ ఆరీఫ్. రాజంపేట బ్రాంచ్ మేనేజర్ సుధాకర్. తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతుల రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్:విజయవాడలోని భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయంలో మంగళవారం కౌలు రైతుల రాష్ట్ర సదస్సు జరగడం జరిగింది. ఈ సమావేశంలో కౌలు రైతుల రాష్ట్ర కమిటీ వేయడం జరిగింది. ఈ కమిటీలో అన్నమయ్య జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి వంగిమల రంగారెడ్డిని కౌలు రైతుల రాష్ట్ర సదస్సు కమిటీలో రాష్ట్ర కమిటీ కార్యవర్గంలో ఆయను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో రంగారెడ్డి మాట్లాడుతూ కౌలు రైతుల రాష్ట్ర నాయకులు నా పైన నమ్మకం ఉంచి నన్ను ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర ఆదేశాల ప్రకారం కౌలు రైతులకు ఉన్నటువంటి హక్కులు అన్నిటి కూడా ప్రభుత్వ అధికారులతో చర్చించి వారికి న్యాయం చేస్తానని ఈ సమావేశంలో ఆయన తెలియజేయడం జరిగింది. ఈ కమిటీలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రయ్య, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏవి ప్రసాద్, రైతు సంఘం జాతీయ అధ్యక్షుడు రావుల వెంకయ్య, రాష్ట్ర నాయకులు కాటమయ్య, కౌలు రైతుల నాయకుడు జమాలయ పాల్గొన్నారు.

దినసరి మార్కెట్ వేలం

విశాలాంధ్ర-చిట్వేల్ : గ్రామ పంచాయతీలో నిర్వహించిన దిన మార్కెట్, బస్టాండ్, బండ్ల మిట్ట బహిరంగ వేలము కార్యక్రమంలో సర్పంచ్ దండు లక్ష్మి అధ్యక్షులుగా రాజంపేట డివిజనల్ పంచాయతీ అధికారి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ బహిరంగ వేలంలో నలుగురు అభ్యర్థిలు తోట శ్రీనివాసులు, కామాటం చంద్రశేఖర్ చెంజి సుబ్బారాయుడు మోసటి హాజ్రతరెడ్డి పాల్గొన్నారు. వారిలో రూ.15,6000 తో మోసాటి హాజరత్ రెడ్డి ఒక సంవత్సరం కాలం కాంట్రాక్టు సొంత చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమణయ్య, పంచాయతీ వార్డు సభ్యులు పంచాయతీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

బిజెపి రాయచోటి అసెంబ్లీ కన్వీనర్ గా ఆరమాటి శివగంగి రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా రాయచోటి బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ గా తనను నియమించినట్లు ఆరామాటి శివగంగి రెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు. నాపై నమ్మకం ఉంచి నన్ను అసెంబ్లీ కన్వీనర్ గా నియమితులయ్యేందుకు సహకరించిన జాతీయ నాయకులు సత్యకుమర్, రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శశి భూషణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎవి సుబ్బారెడ్డి లతో పాటు సహకరించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజస్తున్నానన్నాను. ఆయన మాట్లాడుతు రాయచోటి నియోజకవర్గంలో ప్రతి భాజపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులను కలుపుకొని పోతూ రాబోవు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకునేందుకు శక్తి వంచన లేకుండా పనిచేస్తానన్నారు. అనంతరం నియోజకవర్గపు భారతీయ జనతా పార్టీ నాయకులు అసెంబ్లీ కన్వీనర్ గా ఎన్నికైన శివగంగ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు జి వెంకటేష్, అన్నమయ్య జిల్లా కాపు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి రెడ్డి ప్రసాద్ రాయల్, చంద్రశేఖర్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు రేవన శివప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, జయచంద్ర, సురేష్, జగదీష్, నాగరాజ గంగాధర్ నాయుడు తదితర భాజపా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఘనంగా పూల బొకే సాలువతో సన్మానించారు.

ఎన్ హెచ్ అధికారులతో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సమీక్ష

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: నియోజక వర్గ పరిధిలో జరుగుచున్న జాతీయ రహదారుల నిర్మాణాపై ఎన్ హెచ్ అధికారులుతో ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సమీక్షించారు.రాయచోటి- వేంపల్లె రహదారి నిర్మాణాలు, లక్కిరెడ్డిపల్లెలో జరుగుచున్న నిర్మాణాలు,రాయచోటి బైపాస్ రోడ్డు నాలుగు వరుసల రహదారి నిర్మాణాపైన, పట్టంలోనూ,చిన్నమండెంలోని పెండింగ్ పనులు పైన ఆయన చర్చించారు.జాతీయ రహదారుల ఈఈ విజయభాస్కర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష,మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మదనపల్లె పరిశీలకులు హబీబుల్లా ఖాన్, డిఈ సుదర్శన్ రెడ్డి,ఏఈ రఘునాథ బాబు, ఏ ఆర్ కె కనస్ట్రక్షన్స్ ప్రతినిధి బాలిరెడ్డి,వినీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రి భవన నిర్మాణపు పనులును పరిశీలించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి పట్టణంలో నిర్మాణదశలో ఉన్న వందపడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులును ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. భవన నిర్మాణ పనులలో ఆయన గదిగదికెళ్లి ఆయన పరిశీలించారు. త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు. అదే విధంగా మాసాపేట వద్ద ఆటో బైక్ ఢీ కొన్న సంఘటనలో గాయాలయి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న క్షతగాత్రులను ముస్తాక్,రఫీలును ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన వైద్యాధికారులును ఆదేశించారు.

ఆర్టీసి బస్టాండ్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎంఎల్ఏ

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: పట్టణంలోని ఆర్ టి సి బస్ స్టాండ్ నిర్మాణ పనులును ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేసి త్వరలోనే ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని అధికారులును ఆదేశించారు.ప్రస్తుతం ఉపయోగంలో ఉన్న బస్ స్టాండ్ ఆధునీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. బైక్ స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

రూ. కోటి ఏడు వేలకు కుచ్చుటోపి..

బాధితుని ఫిర్యాదుతో కేసు నమోదుచేసిన పోలీసులు

విశాలాంధ్ర-మదనపల్లి: స్నేహితుడని నమ్మితే రూ. కోటి ఏడు వేలకు కుచ్చు టోపీ పెట్టి అదృశ్యమయ్యాడు. మోసపోయిన బాధితుడు మంగళవారం మదనపల్లి వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ హరిహర ప్రసాద్ చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.. ఇందుకు సంబంధించి ఎస్ఐ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... మదనపల్లి ఎస్వీఆర్ లేఔట్ లో కాపురం ఉంటున్న జావీద్ దాదాసాహెబ్ బీ కొత్తకోట లోని ఓ డిగ్రీ ప్రైవేట్ కళాశాల కరస్పాండెంట్ గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో స్థానిక దక్నీ పేటలో కాపురం ఉంటున్న ఇషాక్ అహ్మద్ బాడీ బిల్డర్ సివిల్ ఇంజనీర్ గా పనిచేస్తున్నానని ఏడాది క్రితం జావీద్ దాదాసాహెబ్ ను నమ్మించాడు. ఇద్దరూ కలిసి దుబాయిలో కంపెనీ పెట్టారు. ఈ క్రమంలో కంపెనీ రిజిస్ట్రేషన్, వ్యాపార లావాదేవీల నిమిత్తం వివిధ పర్యాయాలు జావిద్ దాదాసాహెబ్ దగ్గర రూ కోటి ఏడు లక్షల ఏభై ఇషాక్ అహమ్మద్ బాడీ బిల్డర్ కు డబ్బులు జమ చేశాడు. ఆ డబ్బులతో కంపెనీ ఏర్పాటు చేయకపోగా, ఇషాక్ అహ్మద్ బాడీ బిల్డర్ ఫోను ఎత్తకపోవడం ఉన్న చోటు తెలియకపోవడంతో స్నేహితుడే నమ్మినందుకు నిండా ముంచి మోసం చేశాడని జావిద్ దాదాసాహెబ్ ఆలస్యంగా గుర్తించాడు. చేసేది లేక తనకు న్యాయం చేయాలంటూ మదనపల్లి ఒకటవ పట్టణ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరిహర ప్రసాద్ చీటింగ్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళాశాల నందు పరిశోధన అవార్డు ల కార్యక్రమం

విశాలాంధ్ర-మదనపల్లి: యెన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్షల నందు ప్రతిభ కనపరిచిన అధ్యాపకులకు మరియు విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. తమ కళాశాల లోని అధ్యాపకులు మరియు విద్యార్థులకు ఎంతో మంది పరిశోధనలలో రాణిస్తున్నారని, మరింత ప్రోత్సాహం కొరకై ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాము అని ఆయన అన్నారు. యెన్.పీ.టి.ఈ.ఎల్ ఆన్లైన్ పరీక్షల నందు 98 మంది టాప్పర్ లు గా అధ్యాపకులకు మరియు విద్యార్థులకు %=రూ%.98000 అందజేసినట్లు ఆయన అన్నారు. తమ కళాశాల లోని అధ్యాపకుల కు మరియు విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందించిన కళాశాల కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి కి మరియు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల కు కృతతలు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, అసోసియేట్ డీన్ డాక్టర్. తులసీరామ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఉసురులతోనే ప్రభుత్వ పతనం

కాలువలల్లో పూడిక తీయలేని పరిస్థితుల్లోవైసీపీ ప్రభుత్వం
-ప్రాజెక్టు నీళ్ళు అన్ని ఏటి పాలు మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు:పూర్వపు లక్కిరెడ్డిపల్లి నియోజకవర్గ రైతుల వరప్రసాదిని అయిన వెలిగల్లు ప్రాజెక్టులో నీళ్లు ఉండి సాగు భూములకు అందని ఈ పరిస్థితుల్లో రైతుల ఉసురులతోని ప్రభుత్వం పతనం అవుతుందని మాజీ ఎమ్మెల్యే రాయచోటి టిడిపి ఇన్చార్జ్ రమేష్ కుమార్ రెడ్డి ఎద్దేవా చేశారు. మంగళవారం కొర్లకుంట తలముడిపి గ్రామపంచాయతీలలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధమంగా రెండు గ్రామాల గ్రామ దేవత అయిన మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నారు అనంతరం ఆయన రెండు పంచాయతీలలోని అన్ని పల్లెల్లో పర్యటించి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డి చిరకాల వాంఛ అయిన వెలిగాళ్లుప్రాజెక్టు పూర్తి అయి నిండుకుండల నీళు ఉన్న కాలువలల్లో పూడిక కూడా తీయలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉండడంతో నీళ్లన్నీఏటి పాలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో వెలిగల్లు ప్రాజెక్టులో కొద్దిపాటి నీళ్ళు ఉన్న కుడి ఎడమ కాలువలకు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవడం జరిగిందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఈ ప్రభుత్వం కాలువల్లోని కంప చెట్లను సైతం తొలగించలేకపోవడంతో కాలువల లో నీటిని వదిలే పరిస్థితి లేకపోవడం దారుణమన్నారు .రైతులను పట్టించుకోని ప్రభుత్వానికి పుట్టగతులు ఉండవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి,సర్పంచ్ మేనక మురళి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య మాజీ, సర్పంచులు నరసింహారెడ్డి,మహమ్మద్ రియాజ్, చిన్నపరెడ్డి, ప్రభాకర్ నాయుడు,మాజీ నీటి సంఘం అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి,ఐ టిడిపి నాయకుడు మహేంద్ర రెడ్డి,టీడీపీ మండల నాయకులు ప్రభాకర్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సత్య రెడ్డి, మండల టిడిపి నాయకులు శివప్ప నాయుడు, ఉప సర్పంచ్ పిచ్చయ్య,కృష్ణాంజనేయులు, ఐక్రియ భాష పాల్గొన్నారు.

విద్యార్థులను కులం పేరుతో దూషిస్తున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

సిపిఐ,ఎన్ఎస్ యుఐ, డిబిఎస్ఎఫ్ -ధర్నా,డిమాండ్

విశాలాంధ్ర-పీలేరు:-పీలేరు నియోజకవర్గంలోని కె వి పల్లి మండలంలోని గ్యారంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు ఉపాధ్యాయులు గా పని చేస్తున్న వరప్రసాద్ రెడ్డి విద్యార్థుల ను కులం పేరుతో దూసిస్తూ, మానసిక ఆవేదనకు గురిచేస్తున్న వైనాన్ని సిపిఐ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ, సిపిఐ,ఎన్ఎస్ యుఐ, డిబిఎస్ఎఫ్ మరియు దళిత సంఘాల పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల అమృత్ తేజ,ఎమ్మార్పీఎస్ ఉమ్మడి చిత్తూరు జిల్లా కన్వీనర్ దుద్దు రామకృష్ణ మాదిగ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు టి ఎల్ వెంకటేష్, డిబిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు భాను ప్రకాష్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.స్వతంత్ర భారత దేశంలో 78 సంవత్సరాలు కావస్తున్నా ఇంకా పాఠశాల లో, తరగతి గదిలో అంటరానితనం, కుల వివక్ష రూపు మాయలేదని, సమాజంలో ని అందరూ సమానమని, నైతిక విలువలు తో ఉన్నత విద్యాబోధన చేయాల్సిన తెలుగు ఉపాధ్యాయులు వరప్రసాద్ రెడ్డి విద్యార్థుల ను కులం పేరుతో దూసిస్తూ వారిని మానసిక క్షోభ కు గురి చేయడం బాధాకరమని కుల వివక్ష చూపిస్తున్న ఉపాధ్యాయుని పై విచారణ చేసి ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి, తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇటువంటి వారిపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కె. వి. పల్లి మండల విద్యాశాఖాధికారి వచ్చి విచారించి తగు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా ను విరమించి ఉపాధ్యాయులు వరప్రసాద్ రెడ్డి పై విద్యార్థులు, ప్రజాసంఘాలు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో.. కన్వీనర్ సద్దల ప్రేమ్ కుమార్ మాదిగవిద్యార్థులను కులం పేరుతో దూషిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు వరప్రసాద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని ధర్నా,నిరసన,చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో.. కన్వీనర్ సద్దల ప్రేమ్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ సంధిపాకుల ఎర్రయ్య మాదిగ, మాదిగ యువసేన నియోజకవర్గ నాయకులు మూస్తూరి విశ్వనాథ మాదిగ, ఎమ్మెస్పీ నాయకులు దొడ్డి శ్రీరాములు మాదిగ,ఈపూరి వెంకటరమణ మాదిగ, బరుగు చంద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కె. వి. పల్లి మండల కన్వీనర్ గెనుపూరి ఆనంద్ మాదిగ, అమృతపూరి అశోక్ సామ్రాట్ మాదిగ, అమృతపూరి రామాంజులు మాదిగ, అమృతపూరి వీరాంజనేయులు మాదిగ,అమృతపూరి హేమంత్ కుమార్ మాదిగ, నాయకులు సంపత్ కుమార్, ఎమ్మార్పీఎస్ పీలేరు నియోజకవర్గ ఇంచార్జ్ సంధిపాకుల ఎర్రయ్య మాదిగ, మాదిగ యువసేన నియోజకవర్గ నాయకులు మూస్తూరి విశ్వనాథ మాదిగ, ఎమ్మెస్పీ నాయకులు దొడ్డి శ్రీరాములు మాదిగ,ఈపూరి వెంకటరమణ మాదిగ, బరుగు చంద్రయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కె. వి. పల్లి మండల కన్వీనర్ గెనుపూరి ఆనంద్ మాదిగ, అమృతపూరి అశోక్ సామ్రాట్ మాదిగ, అమృతపూరి రామాంజులు మాదిగ, అమృతపూరి వీరాంజనేయులు మాదిగ, అమృతపూరి హేమంత్ కుమార్ మాదిగ,ఎన్ఎస్ యుఐ నాయకులు సంపత్ కుమార్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నదే ఆకాంక్ష

జనసేన పార్టీ మదనపల్లె ఇన్‌ఛార్జ్ గంగారపు స్వాతి రామదాస్ చౌదరి..

విశాలాంధ్ర-మదనపల్లి: జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి చూడాలన్నదే తమ ఆకాంక్ష అని జనసేన పార్టీ మదనపల్లె ఇన్‌ఛార్జ్ గంగారపు స్వాతి రామదాస్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం మదనపల్లె జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరాం, జనసేన రాయలసీమ కోకన్వీనర్ రాందాస్ చౌదరిల అధ్యక్షతన కార్యకర్తలతో నియోజకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రానున్న 2024 ఎన్నికల్లో జనసేన ను అత్యధిక మెజార్టీతో ప్రజలు గెలిపిస్తారని ఆ సభవం వ్యక్తం చేశారు. పార్టీ గెలుపు కోసం జనసైనికులు ఎన్ని అవాంతరాలు ఎదురైనా పార్టీ గెలుపుకు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిగా చేసి ప్రజలకు సంక్షేమ పాలన అందించే దిశగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ కేడర్ల నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, జనసేన పార్టీ నాయకులుపాల్గొన్నారు. కాక స్వాతి రాందాస్ చౌదరి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వాతి రాందాస్ చౌదరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ ప్రదాన కార్యదర్శి జంగాల శివరామ్ రాయల్, జనసేన పార్టీ చేనేత విభాగం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి అడపా సురేంద్ర, ఐటి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జగదీష్ నాయుని, గ్రానైట్ బాబు, గోపాలకృష్ణ, నాగవేణి, కుమార్, దేవేంద్ర, రాధికా, శర్వాణ, పాల్గొన్నారు.

శ్రీరామ నవమి ఉత్సవాలను విజయ వంతం చేయండి

నవమి ఏర్పాట్లు పరిశీలించిన పారిశ్రమకవేత్త నారద రెడ్డి..
పట్టాభిషేకం, సీతారాముల కళ్యాణం, ఊరేగింపుకు వేలాదిగా తరలి రావాలని పిలుపు

విశాలాంధ్ర-మదనపల్లి రూరల్: మదనపల్లి పట్టణం చలపతిరావు కాలనీ, బహుద నది ఒడ్డున కొలువున్న శ్రీ ప్రసన్న వీరాంజనేయ స్వామి వారి ఆలయంలో ఈనెల 30 గురువారం జరిగే శ్రీరామనవమి వేడుకలను విజయవంతం చేయాలని మదనపల్లికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, వైఎస్ఆర్సిపి నాయకులు వరదా రెడ్డి గారి నారద రెడ్డి పిలుపునిచ్చారు. ఆంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది. సందర్భంగా నారద రెడ్డి 10,116 ఉత్సవ ఖర్చులకు ఉత్సవ కమిటీకి అందజేశారు. అనంతరం శ్రీరామ నవమి వేడుకలకు సిద్ధమవుతున్న ప్రసన్న వీరాంజనేయ స్వామి వారి ఆలయ ప్రత్యేక ఏర్పాట్లను ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా నారద రెడ్డి మాట్లాడుతూ కుటుంబ విలువలు తెలియజేసిన సీతారాములు ప్రపంచానికి ఆదర్శనీయులని, శ్రీరామనవమి పండుగ సందర్భంగా పురాతన ఆంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీరామ పట్టాభి షేకం, సీతారాముల కళ్యాణోత్సవం, స్వామి వార్ల ఊరేగింపు వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పుర ప్రముఖులు, భక్తాదులు పాల్గొని దేవుని కృపకు పాత్రులై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం అనువైన విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేదర సంఘం ప్రెసిడెంట్ శ్రీరాములు, సెక్రటరీ శ్రీనివాసులు, జ్యోతి వర ప్రసాద్, నంజుండ, శంకర్, రాజు, రెడ్డెప్ప, వెంకటరమణ, మణికంత, గురుమూర్తి, మేదర సంఘం నాయకులు పాల్గొన్నారు

విద్యార్థులకు తిథి భోజనం

విశాలాంధ్ర-నందలూరు :: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం మండల పరిషత్ అధ్యక్షులు మేడా విజయభాస్కర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు తిథి భోజన కార్యక్రమాన్ని జనాబ్ ఎస్టీ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ట్రస్టు సంబంధీకులు షమీవుల్లా ఖాన్, ఏజీపీ మాట్లాడుతూ ప్రజాసేవకే అంకితమై నందులూరు అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న మేడా విజయభాస్కర్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని తిథి భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. సుమారు 300 మంది విద్యార్థినీ విద్యార్థులకు తిథి భోజన సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని, ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సూర్యనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పల్లె మాధవి, ఎక్స్ ఎంపిటిసి ఏలుమలై, వార్డు మెంబర్ సిరిసిల్ల నాగేంద్ర, సీనియర్ నాయకులు గంగిరెడ్డి మరియు వార్డు మెంబర్ లక్ష్మీదేవి, నడివీధి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్బికేలు తనిఖీ చేసిన జెడి

విశాలాంధ్ర-పెద్దమండెం: మండలంలో రైతు బరోసా ఖేంద్రలను అగ్రి కల్చర్ జే డి ఉమా మహేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు మండలంలోని ముదులకుంట పెద్ద మంద్దేం కలిచెర్ల సిద్దవరము. రై తు భరోసా కేంద్రాలను పరిశ్రలించారుఈ సందర్భము ఆ మే మాట్లాడుతూ రైతు లకు పంపిణీ.చేసిన ఎరువులు. ఈ క్రాప్ బుకింగ్ మరియు.రికార్డులను పరిశీలించారు గ్రామాలలో రైతు లకు పంపిణీ చేస్తున్న ఎరువులను వాటి నాణ్యత ను పరిసీలించడం జరుగు తుంది అని అన్నారు రైతు లకు కావలసిన అన్ని రకాల ఎరువు లను పంపిణీ చెయ్యాలని ఆమె తెలిపారు ఈ కార్య క్రమంలో మండల సచి.వాలయ వ్యవ సాయ.అది కారులు మానస సుగుణ కీర్తి యమున పాల్గొన్నారుమండలంలో రైతు బరోసా ఖేంద్రలను అగ్రి కల్చర్ జే డి ఉమా మహేశ్వరి ఆకస్మికంగా తనిఖీ చేశారు మండలంలోని ముదులకుంట పెద్ద మంద్దేం కలిచెర్ల సిద్దవరము. రైతు భరోసా కేంద్రాలను పరిశ్రలించారుఈ సందర్భము ఆ మే మాట్లాడుతూ రైతు లకు పంపిణీ.చేసిన ఎరువులు. ఈ క్రాప్ బుకింగ్ మరియు.రికార్డులను పరిశీలించారు గ్రామాలలో రైతు లకు పంపిణీ చేస్తున్న ఎరువులను వాటి నాణ్యత ను పరిసీలించడం జరుగు తుంది అని అన్నారు రైతు లకు కావలసిన అన్ని రకాల ఎరువు లను పంపిణీ చెయ్యాలని ఆమె తెలిపారు ఈ కార్య క్రమంలో మండల సచి.వాలయ వ్యవ సాయ.అది కారులు మానస సుగుణ కీర్తి యమున పాల్గొన్నారు

రెడ్డమ్మ ఆలయహుండీ లెక్కింపు

విశాలాంధ్ర-మదనపల్లి: అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం చెర్లోపల్లి గ్రామం శ్రీ రెడ్డెమ్మ దేవత దేవస్థానం నకు సంబంధించిన హుండీల లెక్కింపు వలన రూ.7,51,688లు.నగదు, 21 గ్రాముల బంగారు, 73 గ్రాముల వెండి వచ్చినది. ఈ మొత్తాన్ని సప్తగిరి గ్రామీణ బ్యాంకు వాయల్పాడు నందు జమ చేయడమైనది. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయశాఖ తనిఖీ అధికారి శ్రీ యస్ .శశి కుమార్ మదనపల్లి వారి పర్యవేక్షణలో చైర్మన్ శ్రీ టి.నరసింహారెడ్డి గారి ఆధ్వర్యంలో లెక్కించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,బ్యాంకు సిబ్బంది, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నట్లు ఆలయ చైర్మన్ టి. నరసింహారెడ్డి ఈవో మంజుల తెలియజేశారు.

యజమానికి ఎగనామం..

1,60,వేల విలువైన 40 పట్టు చీరలు చోరీ

కేసు నమోదు చేసిన టూ టౌన్ పోలీసులు

విశాలాంధ్ర-మదనపల్లిరురల్: యజమాని పనిచేస్తున్నారు. నెల నెలా ఆయన దగ్గరే జీతం తీసుకుంటూ వస్తున్నారు. అన్నం పెట్టే యజమానికే మోసం చేయాలని తలించారు. ఒకటి కాదు రెండు కాదు. ఏకంగా 40 పట్టు చీరలు గుట్టు చప్పుడు కాకుండా కాచేశారు. అనంతరం ఏమీ తెలియనట్లే యజమాని దగ్గర పని చేస్తూ నెల జీతం బొకేస్తూ వస్తున్నారు. ఆలస్యంగా మేల్కొన్న యజమానికి పనివాళ్ళు పని ఇచ్చారని ఆలస్యంగా తెలుసుకొని రికార్డులు తిరగేస్తే యజమాని మైండ్ బ్లాక్ అయింది. ఏకంగా 1,60,000 చీరలు సిబ్బంది దొంగలించారని తెలిసి అవాక్కయ్యాడు. సీసీ కెమెరాలను పరిశీలిస్తే ఇంటి దొంగల బాగోతం బట్టబయలైంది. మోసం జరిగిందంటూ ఆ యజమాని మదనపల్లి రెండవ పట్టణ పోలీసులను ఆశ్రయించి తనకు న్యాయం చేయాలని కోర దంతో. స్పందించిన ఎస్ఐ చంద్రమోహన్ నలుగురి సిబ్బందిపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. ఇందుకు సంబంధించి ఎస్పై కథనం మేరకు వివరాలు.. మదనపల్లి పట్టణం నీరు గట్టు వారి పల్లిలో కాపురం ఉంటున్న ఉప్పు రామచంద్ర రాధాకృష్ణ టెక్స్టైల్స్ హెూల్ సేల్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో అతని వద్ద పలువురు సిబ్బంది సేల్స్ మాన్లుగా పనిచేస్తున్నారు. అక్కడ పనిచేస్తున్న సిబ్బంది నలుగురు కలిసి యజమానికి అనుమానం రాకుండా ఏడాదికాలంగా సుమారు ఒక లక్ష అరవై వేల విలువచేసే 40 చీరలు దొంగలించారు. వాటిని పరాయి వ్యక్తులకు విక్రయించి సొమ్ము చేసుకున్నారు. లెక్కలు పరిశీలించిన యజమాని ఉప్పు రామచంద్ర కు లెక్కల్లో తేడాలు కనిపించడంతో అప్రమత్తమయ్యాడు. చీరలన్నీ లెక్కలు వేసే చూస్తే 40 కి పైగా కనిపించకుండా పోయాయని గుర్తించాడు. 40 చీరలు పోవడానికి ఎవరి తప్పిదమై ఉంటుందని ఆలోచించి. సీసీ కెమెరాలను పరిశీలించాడు. అందులో తన వద్ద పనిచేస్తున్న సిబ్బంది చేతివాటం ప్రదర్శించారని పసికట్టి వారిపై మదనపల్లి రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఉప్పు రామచంద్ర ఫిర్యాదు మేరకు ఎస్ఐ చంద్రమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.